# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 2977 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 16 జూన్ 2024 పేజీలు : 12 వెల: 2/-


## కార్యకర్తలను వదలను
# చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు గడిచిన రెండు రోజులు బిజీబిజీగా ఉన్న విష యం తెలిసిందే. మంత్రులకు శాఖలు కేటాయించడం.. ఐదు కీలక హామీలపై సంతకాలు చేయడం..తనను కలిసేందుకు వచ్చిన వారితో చర్చించడం.. ఇలా ఆయన రెండు రోజులు బిజీగా ఉన్నారు. శనివారం ఉదయం కూడా.. యధావిధిగా సచివాలయంలో ని తన కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు పలు అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా జూలై 1న ఇవ్వనున్న పింఛన్ల విషయంపై దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా అన్న క్యాంటీన్లపై చర్చించారు. అనంతరం.. సచివాలయంలోనే భోజనం చేసిన చంద్రబాబు మధ్యాహ్నం 4 గంటల సమయంలో టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. మంగళగిరిలోని హైవే పక్కన ఉన్న ఈ పార్టీ కార్యాలయానికి ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి వచ్చిన చంద్రబాబుకు పార్టీ నాయకుల నుంచి ఘన స్వాగతం లభించింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన అభిమానులు, పార్టీ ముఖ్య నేతలు కూడా.. చంద్రబాబుకు గజమాలలతో స్వాగతం పలికారు. ప్రత్యేకంగా పూలు పరిచిన దారిలో ఆయనను నడిపిస్తూ..ముందుకు సాగారు. అదేవిధంగా కార్యాలయం లోపల.. 4 కేజీల (సీఎంగా ఆయన నాలుగోసారి బాధ్యతలు చేపట్టడానికి గుర్తుగా) కేక్‌ను కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడి కృషితోనే పార్టీ ఘన విజయం సాధించిందని తెలిపా రు. ఈ విజయం చిరస్థాయిగా కొనసాగాలంటే.. మరింత ఎక్కువగా ప్రజలకు అందుబాటులో ఉంటూ.. కృషి చేయాలని తెలిపారు. ఏ సమస్య వచ్చినా .. పరిష్కరించేందుకు ముఖ్య నాయకులు అందుబాటులో ఉంటారని చెప్పారు. తాను కూడా.. ఇక నుంచి ఎంత బిజీగా ఉన్నప్పటికీ.. ప్రతి శనివారం.. పార్టీ కార్యాలయానికి వస్తానని.. పార్టీకి కార్యకర్తలే వెన్నెముకలని తేల్చ చెప్పారు. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని చంద్రబాబు తెలిపారు. ముఖ్య నాయకులు అందరూ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఇదేసమయంలో మంత్రులను ఉద్దేశించి కూడా చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ప్రతి మంత్రి తమ తమ శాఖలను నిర్వ హించడంతోపాటు.. తమ జిల్లాల్లోని పార్టీ కార్యాలయాలకు తరచుగా వెళ్లాలని సూచించారు. ఎంత బిజీగా ఉన్నా.. పార్టీ నాయకు లు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. సమస్య ఏదైనా పరిష్కరించేందుకు ప్రయత్నించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కృషితోనే మంత్రులుగా చేసే అవకాశం వచ్చిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని చంద్రబాబు కోరారు.

## వైఎస్ జగన్ నివాసం ముందున్న
# నిర్మాణాలు తొలగింపు!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ లోని వైఎస్ జగన్ ఇంటి ముందు ఉన్న పోలీస్ సెక్యూరిటీ షెడ్లను అక్రమంగా నిర్మించారంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చివేశారు. రహదారికి అడ్డంగా ఉన్నాయనే ఫిర్యాదుతోనే మూడు షెడ్లను కూల్చేసినట్లు జీ.హెచ్.ఎం.సీ. అధికారులు చెబుతున్నారని తెలుస్తుంది. అవును... ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నివాసం ముందున్న నిర్మాణాలను జీ.హెచ్.ఎం.సీ అధికారులు తొలగించారు. వాస్తవానికి ఇవి అప్పట్లో పోలీస్ సెక్యూరిటీ కోసం నిర్మించిన షెడ్లుగా చెబుతున్నారు. అయితే ఇవి అక్రమ నిర్మాణా లు అని.. వీటిని తొలగించాలని లోటస్ పాండ్ సిబ్బందికి.. జీ.హెచ్.ఎం.సీ, పోలీసులు శఆదేశాలు జారీ చేశారని తెలుస్తుంది. ఈ క్రమంలోనే శనివారం నాడు చర్యలకు ఉపక్రమించారని అంటున్నారు. ప్రస్తుతం ఈ విషయం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమారుడు, ఏపీ మాజీ ముఖ్య మంత్రి జగన్ భద్రత కోసం ఈ ఏర్పాట్లు అవసరమని ఆయన మద్దతు దారులు వాదిస్తున్నారని తెలుస్తుంది. అయితే... ఇది ప్రజల ఆస్తి అని, ఈ రహదారిగుండా వెళ్లడానికి ప్రజలకు మెరుగైన ప్రవేశం కల్పించడం కోసమే ఈ చర్యలు చేపట్టారని స్థానికులు, అధికారులు చెబుతున్నారని అంటున్నారు. ఏది ఏమైనా... గతంలో జగన్ అధికారంలో ఉన్నా లేకున్నా ఈ లోటస్ పాండ్ ను ఎవరూ టచ్ చేయకపోయినా... తాజాగా ఏపీలో ఎన్నికల ఫలితాల అనంతరం రేవంత్ రెడ్డి సర్కార్ టచ్ చేయడం ఆసక్తిగా మారిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి!

## ఏపీ కొంప ముంచిన నైరుతి రుతుపవనాలు



వివరాలు 2లో..

## జగన్ ఓటమిపై రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్



వివరాలు 2లో..

## సత్యదేవుని దర్శించుకున్న హోంమంత్రి



వివరాలు 2లో..

# ఒఎంఆర్ షీట్‌లను రీ వాల్యుయేషన్ చేయాలి




- కోర్టు పర్యవేక్షణలో నీట్‌పై దర్యాప్తు జరగాలి
- న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు
- నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించండి : అభ్యర్థుల డిమాండ్

**న్యూఢిల్లీ :** నీట్ స్కామ్‌పై మరో పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలైంది. స్కోర్లు ఇవ్వడంలో తేడాలున్నాయని, అందువల్ల అందరి ఒఎంఆర్ ఆన్సర్ షీట్‌లను మళ్లీ పూర్తిగా రీ వాల్యుయేషన్ చేయాలని, అభ్యర్థులకు తిరిగి ర్యాంకులివ్వాలని, కోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని ఆ పిటిషన్ పేర్కొంది. మే 5న జరిగిన నీట్ పరీక్షకు హాజరైన 8మంది విద్యార్థులు 32వ ఆర్టికల్ కింద ఈ రిట్ పిటిషన్ వేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షకు 24లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు ఒఎంఆర్ షీట్‌లతో పోలిస్తే విద్యార్థులు వారి స్కోరు కార్డులపై భిన్నమైన మార్కులు నమోదయ్యాయి. గ్రేస్‌మార్కుల వల్ల ఈ తేడాలు రాలేదు. పైగా వీరు, గ్రేస్ మార్కులు కలిపిన కేంద్రాలకు చెందిన విద్యార్థులు కూడా కాదు. సాధారణంగా 720కి 720 మార్కులు సాధించేవారు ముగ్గురు లేదా నలుగురు వుంటారు కానీ ఈసారి ఏకంగా 67మంది అభ్యర్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయి. కనివినీ ఎరుగని రీతిలో కటాఫ్ మార్కులు, సగటు మార్కులు పెంచడం వల్లనే ఈ పరిస్థితి ఎదురైందని ఆ పిటిషన్ పేర్కొంది. జూన్ 4న ఫలితాల ప్రకటన, 6న ఫలితాలపై అడిగిన ప్రశ్నలకు వివరణ ఇస్తూ ఎన్‌టిఎ జారీ చేసిన పత్రికా ప్రకటనలు కూడా అక్రమమైనవని, చెల్లవని ప్రకటించాల్సిందిగా వారు కోరారు.

**అందరికీ మళ్లీ పరీక్ష పెట్టండి**

నీట్ పరీక్షను దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాల్సిందిగా అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రేస్ మార్కులు

మిగతా 2లో..

## ఉండవల్లిలో లోకేష్
# ప్రజాదర్బార్



**తాడేపల్లి (గుంటూరు జిల్లా), విశ్వంవాయిస్ న్యూస్ :** ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం ఉదయం 8 గంటలకు 'ప్రజా దర్బార్' నిర్వహించారు. మంగళగిరి, దుగ్గిరాల, తాడేపల్లి మండలాల నుంచి పెద్దఎత్తున ప్రజలు ప్రజాదర్బార్‌కు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు అందించిన వినతులను ఆయన స్వీకరించారు. వీలైనంత త్వరగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# టార్గెట్ 100 డేస్..
# అన్న క్యాంటీన్లు ఎన్నంటే!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి సర్కారు కొలువు దీరింది. ఆ వెంటనే వడివడిగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కార్యాచరణ ప్రారంభించారు. ప్రాధాన్యాల పరంగా వాటిని నెరవేర్చే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. దీనిలో ఇప్పుడు మరో ప్రాధాన్యం అంశంగా అన్న క్యాంటీన్లపై సర్కారు ప్రణాళికలు రెడీ చేసింది. నేటి నుంచే ఈ ప్రక్రియ మొదలవుతుంది. మొత్తం 100 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. 2019లో ప్రారంభించిన అన్న క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, వాటిని వినియోగంలోకి తెచ్చేందు కు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. గతంలో మంజూరు చేసిన 203 క్యాంటీ న్ భవనాల్లో 184 వరకు అప్పట్లో పూర్తయ్యాయి. పాత డిజైన్ మేరకు మిగిలిన వాటి నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం తెలిపింది. ఈ క్రమంలో ఆయా పనులను కూడా 100 రోజుల్లోనే పూర్తి చేయాలని ఖచ్చితంగా సెప్టెంబరు 21 నాటికి వీటిని అందుబాటులోకి తీసుకురావాలని

మిగతా 2లో..

# విజయవాడ-ముంబయి విమాన సర్వీసు ప్రారంభం



**గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయవాడ-ముంబయి విమాన సర్వీస్‌ను కృష్ణా జిల్లా మచిలీపట్నం ఎంపి బాలశౌరి, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని కలసి శనివారం గన్నవరం విమానాశ్రయంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి బాలశౌరి మాట్లాడుతూ ఈ విమాన సర్వీసు వల్ల విజయవాడ, గుంటూరు, ఒంగోలు, ఏలూరు పట్టణ పరిసర ప్రాంత వ్యాపారులు, ఇతరులు తమ అవసరాల నిమిత్తం విజయవాడ నుంచి ముంబయికి, ముంబయి నుంచి విజయవాడ వచ్చేందుకు వీలుకలుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం సాయంత్రం 5.45 గంటలకు ముంబయి నుంచి విజయవాడకు విమానం వస్తుందని, తిరిగి రాత్రి 7.10 గంటలకు విజయవాడ నుంచి ముంబయికు బయలుదేరుతుందని తెలిపారు. సుమారు 180 మంది ప్రయాణికులు ఈ విమానంలో ప్రయాణించవచ్చన్నారు

# టీటీడీ ఈవోగా శ్యామలరావు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త ఈవోగా విద్యాశాఖ కార్యదర్శి శ్యామలరావును ఎపి ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. తాజా నిర్ణయంతో ప్రస్తుతం టీటీడీ ఇన్ ఛార్జి ఈవోగా విధులు నిర్వర్తిస్తున్న ధర్మారెడ్డి అక్కడినుంచి పూర్తిగా రిలీవ్ అయ్యారు

# కక్షసాధింపు చర్యలు ఉండవు

## పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, విశ్వం వాయిస్ న్యూస్ :** టిడిపి ప్రభుత్వంలో కక్షసాధింపులు ఉండవని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలన అందిస్తామన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం మాదిరిగా అక్రమ కేసులు, జెసిబిలతో కూల్చివేతలు, దాడులు, కక్షసాధింపు చర్యలు ఉండవని చెప్పారు. టిడిపి నాయకులు వజ్జ బాబూరావు, బడ్డ నాగరాజు, గురిటి సూర్యనారాయణ వంటి ఎంతోమంది అప్పలరాజు బాధితుల్లో ఉన్నారని చెప్పారు. ఐదేళ్లలో ఎంతోమంది ఆస్తులు కబ్జాలకు గురయ్యాయని, ఎంతోమందిపై దాడులు జరిగాయన్నారు. వీటన్నింటిపై దర్యాప్తు చేయిస్తామన్నారు. అధికారుల వల్ల ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ ఐదేళ్లలో వ్యాపారవర్గాలను వేధించారని, డాక్టర్లనూ వదలకుండా వారి మందుల కంపెనీ మందులే కొనుగోలు చేయాలని అప్పలరాజు బెదించారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కిడ్నీ ఆస్పత్రి వద్ద వైఎస్ఆర్ పేరు ఎన్నికల కోడ్ కారణంగా అధికారులు

మిగతా 2లో..

## ఎడిటర్ వాయిస్

# పార్లమెంట్‌లో పెరగని మహిళా ప్రాతినిధ్యం

మహిళలను జాతి నిర్మాతలుగా మలచడానికి, నారీ శక్తిని గౌరవించడానికి ప్రధాని మోడీ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును 2023లో ఆమోదించారని, గత ఏడాది సామాజిక మాధ్యమాల్లో హోరెత్తిపోయే ప్రచారం జరిగింది. పార్లమెంట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం పార్లమెంటు, శాసనసభ ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అనేది 2026లో జాతీయ జనాభా గణన పూర్తయి, పార్లమెంటు స్థానాల పునర్వ్యవస్థీకరణ (డి-లిమిటేషన్) పూర్తయిన పిదప అమలులోకి వస్తుంది. అంటే 2029లో మాత్రమే అది అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఏదైనా కారణాల వల్ల ఈ డెడ్‌లైన్ మిస్ అయితే 2034లో జరగబోయే ఎన్నికల వరకు మహిళా రిజర్వేషన్ అమలయ్యే పరిస్థితి లేదని మనం అర్థం చేసుకోవాలి.

ఇటీవల జరిగిన 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎప్పటి మాదిరిగానే మహిళా సభ్యుల ప్రాతినిధ్యం తీసికట్టుగానే ఉంది. ఇంకా చెప్పాలంటే తగ్గింది. 74 మంది మహిళలు ఎంపీలుగా ఎన్నికయ్యారు. ఇది మొత్తం పార్లమెంట్ సభ్యుల్లో 13.6 శాతం మాత్రమే. 2019లో 78 మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. ఇది 14.4 శాతంగా ఉంది. గత ఎన్నికల్లో 726 మంది మహిళలు పోటీ చేయగా, 2024 ఎన్నికల్లో పోటీ చేసినవారి సంఖ్య 797కి పెరిగింది. అయినా ఎన్నికయిన మహిళా పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గడం గమనార్హం.

ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించే విషయం మనకు తెలిసిందే. రాష్ట్రాలలో శాసనసభలకు జరిగే ఎన్నికల సందర్భంగా, మహిళలకు ప్రత్యేకంగా కొన్ని సంక్షేమ పథకాలను కూడా రాజకీయ పార్టీలు ప్రకటిస్తూ ఉంటాయి. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల లాగే, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మహిళా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అనేక పార్టీలు తమ మ్యానిఫెస్టోలలో ప్రత్యేక పథకాలను పొందుపరిచాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిషా ఎన్నికలలో పాలక, ప్రతిపక్ష పార్టీలు మహిళలే కేంద్ర బిందువుగా అనేక పథకాలు తీసుకువచ్చాయి. వీటన్నింటి ప్రభావం ఎన్నికల్లో ఉంటుందని, ఓట్లు వేయడానికి మహిళా ఓటర్లు పోటెత్తుతారని అందరూ భావించారు. కానీ విపరీతమైన ఎండ తీవ్రత, ఓటింగ్ పట్ల నిరాసక్తత వంటి కారణాలతో ఓటింగ్ శాతం తగ్గింది.

2019లో దేశవ్యాప్తంగా 67.01 శాతం పురుషులు ఓట్లేయగా, 67.18 శాతం మహిళలు ఓట్లేశారు. ఈ ఎన్నికలలో 65.08 శాతం పురుషులు ఓట్లేస్తే, 65.78 శాతం మాత్రమే మహిళా ఓటింగ్ నమోదయ్యింది. ఈ ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు ఓట్లేసినప్పటికీ, గతంతో పోలిస్తే దాదాపు 2 శాతం మహిళా ఓటింగ్ తక్కువ నమోదవడం గమనార్హం. అస్సాం, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మాత్రం 80 శాతం పైబడి మహిళా ఓటింగ్ నమోదైంది.

మన పార్లమెంట్‌లో మహిళల భాగస్వామ్యం అంతంత మాత్రంగా ఉంటే, అనేక దేశాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ మధ్యే మెక్సికోలో మొట్టమొదటి సారిగా ఓ మహిళ అధ్యక్ష పీఠానికి ఎన్నికయ్యారు. అధ్యక్ష స్థానం కోసం పోటీ పడిన ఇద్దరు అభ్యర్థులూ మహిళలే కావడం విశేషం. ఇదేదో ఒక రోజులో జరిగింది కాదు. మెక్సికో కూడా లిబరల్ దేశమేమీ కాదు. అక్కడ కూడా ఛాందసవాద శక్తులు, గుత్త పెట్టుబడిదారీ శక్తులు వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని అడ్డుకుంటూనే ఉన్నాయి. అయితే, వీటిపై పురోగామి శక్తులు, ఫెమినిస్టులు దశాబ్దాలుగా పోరాటం సాగిస్తూనే ఉన్నారు. దాని ఫలితమే ప్రస్తుతం మెక్సికోలో కొన్ని సానుకూల పరిణామాలు చోటు చేసుకున్నాయి.

అన్ని పార్టీలూ మహిళలను నిలబెడితేనే మహిళా ప్రాతినిధ్యం సాధ్యం. కనుక పార్లమెంట్‌లో, చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచే మహిళా చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి. ప్రజల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలతో ముందుకు వచ్చే వామపక్ష, అభ్యుదయ శక్తులను ప్రజలు ఆదరించాలి. మతవాద, చాందసవాద రాజకీయ శక్తులను ఓడించాలి. అన్ని రకాల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడే, ప్రత్యామ్నాయ శక్తుల రాజకీయ ప్రాబల్యం పెరిగితేనే నిజమైన మహిళాభ్యున్నతి, మహిళా సాధికారత సాధ్యం అవుతుంది.



**– పి. సతీష్**
**వ్యాసకర్త ఎఐఐఇఎ ఉపాధ్యక్షులు,**

# పోలీసులపై బాబు ఆగ్రహం... ఇకపై నో బారికేడ్స్!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం స్పందించిన చంద్రబాబు.. తాను చాలా మారిపోయినట్లు తెలిపారు. ఇందులో భాగంగా... ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఎంతమాత్రమూ ఉండదని.. రాజకీయ పరిపాలన సాగుతుందని వెల్లడించారు.. మారిన చంద్రబాబుని ప్రత్యక్షంగా చూస్తారని అన్నారు. ఆ సంగతి అలా ఉంటే... తాజాగా మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ లో చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవును... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా చంద్రబాబు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ కు విచ్చేశారు. దీంతో... చాలాకాలం తర్వాత టీడీపీ కేంద్ర కార్యాలయం ముందు సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జై చంద్రబాబు, అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో... ఆ పరిసరప్రాంతం అంతా చంద్రబాబు వర్ధిల్లాలనే నినాదాలతో హోరెత్తిపోయింది. ఈ సందర్భంగా ప్రతీ శనివారం చంద్రబాబు పార్టీ కార్యాలయానికి వెళ్లనున్నారని తెలుస్తుంది.. ఇదే సమయంలో మంత్రులు కూడా అక్కడ అందుబాటులో ఉంటారని తెలుస్తుంది. ఇదే సమయంలో ప్రతీ జిల్లాలోని పార్టీ కార్యాలయాలనూ రెగ్యులర్ గా సందర్శిస్తూ ఉండాలని.. ఇటు ప్రభుత్వాన్ని, అటు పార్టీనీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని బాబు మంత్రులు, నేతలకూ సూచించారు! అయితే... టీడీపీ ఆఫీస్ వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేయడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు పార్టీ కార్యాలయంలో బారికేడ్లు ఏమిటి అంటూ చంద్రబాబు ఫైర్ అవ్వడం గమనార్హం!! ఈ సందర్భంగా... తనకూ, ప్రజలకూ మధ్య అడ్డుగోడలు ఉండటానికి వీల్లేదని చెప్పిన చంద్రబాబు... ప్రజల సమస్యలు వినడానికి, వినతులు స్వీకరించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఇలా వినతులు స్వీకరించడమే కాకుండా... వాటి పరిష్కారానికి నిర్ధిష్ట సమయం ఉండేలా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు తెలిపారు. సచివాలయానికి రాకపోకల కోసం రవాణా, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. దీంతో... చంద్రబాబు గతంలో కంటే పూర్తి భిన్నంగా ముందుకు కదులుతున్నాట్లున్నారనే కామెంట్లు పొలిటికల్ సర్కిల్స్ లో వినిపిస్తున్నాయి.

# జగన్ ఓటమిపై రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్

**విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏపీలో టీడీపీ కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏకంగా 164 ఎమ్మెల్యే సీట్లును కైవసం చేసుకుంది. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో 151 స్థానాలను కైవవం చేసుకున్న వైసీపీ ఈసారి కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ కీలక నేతలు, మంత్రులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం జరిగింది. 11 సీట్లలో మాత్రమే విజయం సాధించి ప్రతిపక్ష హోదా కూడా సాధించలేక పోయింది. నాలుగు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే ఆ పార్టీ పరిమితం అయింది. ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా ఆగ్రహంతో వైసీపీ కంచుకోటలు కూడా బద్దలైయ్యాయి. ఊహించని రీతిలో వైసీపీ ఓటమి పాలుకావడం రెండు తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.తెలంగాణ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు సైతం తిరిగి జగన్ విజయం సాధిస్తారని చెప్పడం జరిగింది. అయితే ఎవరూ ఊహించని రీతిలో జగన్ దారుణంగా ఓడిపోయారు. తాజాగా జగన్ ఓటమిపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు.జగన్ ఓటమి గురించి ఆయన శనివారం తన అధికారిక ఎక్స్‌లో ఓ వీడియోను విడుదల చేశారు. ఏపీలో వైసీపీ ఓటమిని ఉద్దేశించి మాట్లాడుతూ.. కన్వర్టెడ్ క్రిస్టియన్ జగన్ అధికారంలోకి రాగానే హిందూ ధర్మానికి తీవ్ర నష్టం చేశారని ఆరోపించారు. జగన్ అధికారంలోకి రాగానే ప్రాచీన దేవాలయాలపై దాడులు చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ముఖ్యంగా తిరుమలలో అన్యమతస్తులకు ఉద్యోగాలు ఇవ్వడం, కన్వర్టెడ్ క్రిస్టియన్‌ను టీటీడీ చైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన మొదటి తప్పుగా ఆయన అభివర్ణించారు. జగన్ హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని.. మాంసం, మందు కూడా కొండపైకి తరలించారని రాజాసింగ్ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవ్వని గమనించిన ఏపీ ప్రజలు జగన్ పాలనలో ఆంధ్ర సురక్షితంగా ఉండదని భావించి ఆయన్ను ఓడించారని రాజాసింగ్ తెలిపారు. ఏపీలో ఉన్న ప్రాచీన దేవాలయాల్లో హిందూ ధర్మాన్నే ప్రచారం చేసేలా చూడాలన్నారు. హిందువులకు మాత్రమే ఆలయాల్లో ఉద్యోగాలు, చైర్మన్, బోర్డు మెంబర్లు ఇవ్వాలని ఈ సందర్భంగా రాజాసింగ్ డిమాండ్ చేశారు.

# ఏపీ కొంప ముంచిన నైరుతి రుతుపవనాలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా వానలు పడుతున్నాయి. రాయలసీమ నుంచి మధ్య బంగాళాఖాతం వరకు నైరుతి రుతుపవనాల ద్రోణి కొనసాగుతోంది. ఈ ప్రభావం వల్ల తేలికపాటి నుంచి సాధారణ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, తిరుపతి, కడప, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని తెలిపారు. రాజాంలో అత్యధికంగా.. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. అనకాపల్లి, కర్నూలు, నంద్యాల, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా విజయనగరం జిల్లా రాజాంలో 78.25 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రుతుపవనాల మందగమనం ఏపీలో నైరుతి రుతుపవనాలు మందంగా కదులుతున్నాయి. ఈనెల రెండోతేదీన రాష్ట్రంలోకి ప్రవేశించిన రుతుపవనాలు వేగంగా ముందుకు కదిలేందుకు రాష్ట్రంలో పరిస్థితులు అనుకూలంగా లేవని అధికారులు చెప్పారు. రాష్ట్రంలో ఒకటి, రెండు ప్రాంతాలు మినహా ఎక్కడా వర్షాలు కురియడంలేదు. రోహిణీకార్తెలో ఉండే ఎండలను తలపిస్తూ వేడి మండిస్తోంది. ఈనెల 8న నైరుతి రుతుపవనాలు గోదావరి జిల్లాలను తాకాయి. అయితే శుక్రవారం నాటికి ఉత్తరాంధ్రకు కూడా విస్తరించలేదు. దీంతో ఇవి ఎందుకు ఇంత మందగమనంగా కదులుతున్నాయనే పరిశోధనలో అధికారులు ఉన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు పూర్తిగా విస్తరించేందుకు మరో మూడు రోజులు పడుతుందని అంచనా వేస్తున్నారు. మూడు రోజులు గడిచిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని చెబుతున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్



**రాయ్‌పూర్ :** బిజెపి పాలిత ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ల పరంపర సాగిపోతోంది. తాజాగా నారాయణ్‌పూర్ జిల్లా కుతుల్, ఫరస్ భేడ, దంతెవాడ, కొడతమెట్ట అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు, ఒక జవాను చనిపోయారు. మరో ముగ్గురికి గాయాలైనట్టు సమాచారం. కాల్పుల తీవ్రతను బట్టి చూస్తే భారీగానే మావోయిస్టులు చనిపోయి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 12 నుంచి అబుజ్‌మడ్ అడవుల్లో మావో యిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్‌ను చేపట్టటానికి భద్రతా బలగాలు రంగంలోకి దిగాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఉదయం 7 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైనట్లు చెప్పారు. జవాన్ నితేశ్ చనిపోగా, అయెక్క(27), కైలాశ్ నేతమ్ (33), లెఖ్రామ్ నేతమ్ (28)లకు గాయాలైనట్టు తెలిపారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులను అంతమొందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. గత 6 మాసాల్లో 11 ఎన్‌కౌంటర్లు జరిపి 119 మంది మావోయిస్టులను కాల్చిపారేశాయి. కేంద్ర హోంశాఖ లెక్కల ప్రకారం.. అబూజ్‌మడ్ అడవుల్లో 450మంది మావోయిస్టులు ఉన్నట్లు అంచనా. ఈ రెండు మూడేళ్లలో 350మంది మావోయిస్టులను అంతమొందించామని, మరో 150 మంది మాత్రమే మిగిలి ఉంటారని, వారిలో ఎక్కువమంది అగ్రనాయకులేనని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.

# శాఖలపై మరింత అధ్యయనం : పవన్



**అమరావతి బ్యూరో :** ఉపాధి హామీ చట్టం అమలుపై దృష్టి సారించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మంత్రి వర్గంలో తనకు కేటాయించిన శాఖలు జనసేన మూల సిద్ధాంతాలకు ,తన మనసుకు దగ్గరగా ఉన్నాయని ఈ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. శాఖలపై మరింత అధ్యయనం చేసి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు రక్షిత తాగునీరు అందించి ప్రజల దాహార్తిని తీరుస్తానని పేర్కొన్నారు. 'పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం' అనేది తమ పార్టీ మూల సిద్ధాంతాల్లో ఒకటని చెప్పారు. అటవీ సంపద అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. అడవుల వినాశనానికి పాల్పడితే ఎంతటి వారినైనా కటకటాల వెనక్కి పంపుతానని హెచ్చరించారు. ప్రజాపంపిణీ, ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజా ప్రయోజనం కలిగి, అభివృద్ధి సంబంధిత శాఖలను నాదెండ్ల మనోహర్‌కు పౌరసరఫరాలు, దుర్గేష్‌కు టూరిజం, సినిమాటోగ్రఫీ శాఖలు కేటాయించడం సంతోషంగా ఉందని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన ఐఎఎస్ కృష్ణ తేజ జాతీయ బాలల రక్షణ కమిషన్ పురస్కారానికి ఎంపిక కావడం హర్షణీయమని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ప్రస్తుతం కృష్ణ తేజ త్రిస్సూర్ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. కరోనా, కేరళ వరదలు విపత్తుల సమయంలో ఆయన అందించిన సేవలను ప్రజలు మరచిపోలేరని ఆయన పేర్కొన్నారు.

# బొబ్బిలి కోటలో సందడి



**బొబ్బిలి :** ఎమ్మెల్యే బేబినాయనకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు క్యూ కడుతున్నారు. శనివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి, బేబినాయనకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో కోట కళకళలాడింది. ఎమ్మెల్యేను ఎస్ఐ లోవరాజు, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ బి.రమణ కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఐసిడిఎస్ పిఒ విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.విద్యారంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి అసెంబ్లీలో విద్యారంగ సమస్యలను ప్రస్తావించాలని ఎమ్మెల్యే బేబినాయనకు ఎపిటిఎఫ్ అకాడమీ కన్వీనర్ జేసీ రాజు, గౌరవాధ్యక్షులు బి.జోగినాయుడు, నాయకులు వినతిపత్రం అందజేశారు. సిపిఎస్ రద్దు, జీవో 117, 11వ పిఆర్‌సి వలన జరిగిన నష్టాలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారానికి పని కృషిచేయాలని బేబినాయనను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి కృషి

**శ్రీకాకుళం అర్బన్, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లా కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రంథాలయంలో కనీస మౌలిక సదుపాయాలకూ నోచుకోలేదన్నారు. మున్సిపాలిటీ నుంచి రావాల్సిన గ్రంథాలయ పన్నులూ సకాలంలో అందక సిబ్బందికి కూడా జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉందన్నారు. పంచాయతీ నిధులను గల్లంతు చేయడం వల్ల కూడా గ్రంథాలయాలకు ఈ దుస్థితి ఏర్పడిందని చెప్పారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో నిరుద్యోగ అభ్యర్థులకు అవసరమైన అన్ని పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రంథాలయంలో మౌలిక వసతుల సమస్యలను నిరుద్యోగ అభ్యర్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ గ్రంథాలయంలో ఫ్యాన్లు, మరుగుదొడ్లు, కంప్యూటర్లను రెండు రోజుల్లో బాగు చేయించి అందుబాటులోకి తెస్తానని హామీనిచ్చారు. దాతలు ముందుకు వచ్చి గ్రంథాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని పిలుపునిచ్చారు. తద్వారా వారు నిరుద్యోగులకు అండగా నిలిచినవారవుతారని చెప్పారు. గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే పిలుపునకు స్పందిస్తూ మాజీ కౌన్సిలర్ కెల్లా కొండలరావు, శ్రీ శయన సంఘం జిల్లా అధ్యక్షులు మండల మన్మథరావు రూ.పది వేలు చొప్పున, వేట పద్మ రూ.ఐదు వేలు విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, నాగేంద్ర యాదవ్, తోనంగి వెంకన్న, మైలపల్లి నరసింహామూర్తి, బుర్రి మధు, దుంగ శ్రీధర్, కవ్వాడి సుశీల తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# కక్షసాధింపు చర్యలు ఉండవు

తొలగిస్తే, ప్రెస్‌మీట్ పెట్టి మరీ ప్రజలకు తప్పుడు సమాచారం అందించారన్నారు. తనకు వచ్చిన మెజారిటీ అప్పలరాజుపై ఉన్న వ్యతిరేకత అని ఆయన గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ఆయనలో మార్పు వచ్చి మంచి చేసే తమ పాలనలో పాలుపంచుకోవాలని సూచించారు. ఇప్పటివరకు భయపడి బయటకు చెప్పుకోలేని బాధితులు ఎవరైనా వారి సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే రెండు వారాల్లో పరిష్కరిస్తామన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేయకుండా సేవ్ పలాస సేఫ్ పలాసగా తీర్చిదిద్ది సుపరిపాలన అందిస్తామన్నారు. సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తామన్నారు. అసలు ఎందుకు ఓటమి పాలయ్యామో జగన్ ఆత్మపరిశీలన చేసుకోకుండా మళ్లీ అధికారం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేకనే ప్రజలు వారిని చిత్తుగా ఓడించారని చెప్పారు. సమావేశంలో టిడిపి నాయకులు వజ్జ బాబూరావు, బడ్డ నాగరాజు, పి.విఠల్. గురిటి సూర్యనారాయణ. మల్లా శ్రీనివాసరావు, గాలి కృష్ణారావు, యవ్వారి మోహనరావు, అంబటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ 100 డేస్.. అన్న క్యాంటీన్లు ఎన్నంటే!

నిర్దేశించింది. ముఖ్యంగా శనివారం నుంచే(జూన్ 15) అన్న క్యాంటీన్ల కోసం సిబ్బందిని కేటాయించి.. దీనిపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సర్కారు ఆదేశించింది. పాత భవనాలలోఆర్బీకేలు ఏర్పాటు చేయడం.. గ్రామ వార్డు సచివాలయాలను ఏర్పాటు చేయడం వంటివి జరిగిన క్రమంలో వాటిని అక్కడ నుంచి తొలగించి వేరే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలి. అదే విధంగా ఆహార తయారీకి ఏజెన్సీలను సిద్ధం చేయాలి. క్షేత్రస్థాయిలో క్యాంటీన్లలో మౌలిక సదుపాయాలను కల్పించాలి. క్యాంటీన్లు లేని ప్రాంతాల్లో.. కొత్తవాటి ఏర్పాటుకు తక్షణమే కలెక్టర్లు భూములు కేటాయించాలి. వాటిని నెల రోజుల్లో పూర్తి చేసేలా ఏర్పాట్లు చేయాలి. క్యాంటీన్లకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సరఫరా చేసే ఏజెన్సీలను ఖరారు చేయాలి. ఆహార నాణ్యత విషయంలో రాజీ పడడానికి వీల్లేకుండా చర్యలు చేపట్టాలి. ఈ మొత్తం కార్యక్రమాలు సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేసి అదే నెల 21 నుంచి క్యాంటీన్లను ప్రారంభించాలి.

# ఓఎంఆర్ షీట్‌లను రీ వాల్యుయేషన్ చేయాలి

కలిపిన 1563 మంది విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహిస్తామని ఎన్‌టిఎ ప్రకటించిన మరుసటి రోజు ఆందోళనకారులు తమ మిగిలిన డిమాండ్ల సాధనకై కేంద్ర విద్యాశాఖ కార్యాలయానికి ప్రదర్శన నిర్వహించారు. తక్షణమే ఈ అవకతవకలపై దర్యాప్తు చేపట్టి, చర్యలు తీసుకోవాలని కోరారు. లోపాలు, లసుగులు వున్నాయని తేలితే ఎన్‌టిఓలో జవాబుదారులెవరో నిర్ధారిస్తామని కేంద్ర మంత్రి దేవేంద్ర ప్రధాన్ చెప్పారు. తమ డిమాండ్లన్నీ నెరవేరేవరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. నీట్ పరీక్షలో గ్రేస్ మార్కులకట్టే సమస్య కాదని, అనేక అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఎన్‌టిఎ సిద్ధంగా వుందని మంత్రి ప్రధాన్ చెప్పారు. కౌన్సెలింగ్ ప్రక్రియ కూడా అనుకున్న విధంగా సాగుతుందన్నారు. తమ అభ్యంతరాలన్నీ పరిష్కారమయ్యేవరకు కౌన్సెలింగ్ జరగరాదని ఆందోళనచేస్తున్న అభ్యర్థులు కోరారు. నీట్ స్కామ్‌పై సిబిఐ దర్యాప్తు చేపట్టి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కేంద్రానికి ఒక లేఖ రాశారు. సమస్యలు పరిష్కారం కాకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తే దొడ్డిదారిన వెళేంల వారందరూ లబ్ది పొందుతారని, రోజుకు 16గంటలు కష్టపడి చదివిన వారు ఇబ్బందులు పడతారని డాక్టర్, సామాజిక కార్యకర్త భూపేంద్ర చౌరాసియా వ్యాఖ్యానించారు. నీట్ అభ్యర్థులతోపాటు ఐఎఫ్ఎంఎస్ (ఇండియన్ ఫారిన్ మెడికల్ స్టూడెంట్స్) ప్రతినిధి బృందంలో ఆయన కూడా వున్నారు.

# గిరిజన గ్రామాల్లో మలేరియా మహమ్మారి

**జియ్యమ్మవలస, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలంలోని గత రెండు రోజు లుగా గిరిజన గ్రామాల నుంచి జ్వర పీడితులు చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్ర ంలో చేరుతున్నారు. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉండడం గత రెండు రోజులుగా వర్షాలు కూడా కురవడంతో జ్వర పీడితలు సంఖ్య రోజురోజుకు పెరుగుతుందనే చెప్పాలి. అర్నాడ పంచాయతీ కొత్తవలస గ్రామానికి చెందిన మండంగి నన్విత్, బిడ్డిక పూజశ్రీ తీవ్రమైన జ్వరంతో ఆసుపత్రిలో చేరగా వనిజ గ్రామానికి చెందిన జోగి దొర, కొండగొర్రె సంసేను, ఆరిక హైమావతి, పి. సుమలత కె.సౌజన్య తదితరులు మలేరియా జ్వరంతో చికిత్స పొందుతున్నారు. టీకే జమ్ము పంచా యతీ పాండ్రసింగి గ్రామానికి చెందిన మరో 13 మంది జ్వర పీడితులు ఇక్కడే చికిత్స పొందుతున్నారు. అర్నాడ, పిటిమండ, అల మండ, కొండచిలకాం, గోర్లి చింతమాను గూడ, చినతోలుమండ గ్రామాల్లో కూడా జ్వర పీడితులు ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఇప్పటికే జియ్యమ్మవలస, రావాడ రామభద్ర పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్సను అందిస్తున్నప్పటికీ చాలావరకు బాధితులు చిన మేరంగి సిహెచ్‌సికి వస్తున్నారు. వీరందరికీ వైద్యాధికారి సునీల్ కుమార్ తన సిబ్బంది మెరుగైన చికిత్సను అందిస్తున్నామని తెలి పారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు కూడా అప్రమత్తం కావాలని గ్రామాల్లో పారి శుధ్య పనులపై మండల అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు.



# ఎరువుల కొరత రాకుండా చర్యలు


**అమరావతి బ్యూరో :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. విజయవాడలోని మంత్రి నివాసంలో వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార ,పాడిపరిశ్రమ అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 18న రైతన్నలకు అందించనున్న పిఎం కిసాన్ గురించి చర్చించారు. అదేవిధంగా రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, అగ్రికల్చర్ మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అహమ్మద్‌బాబు, వ్యవసాయశాఖ ,మార్కెటింగ్, ఫిషరీష్, జాయింట్ డైరెక్టర్ పాల్గొన్నారు.



# సత్యదేవుని దర్శించుకున్న హోంమంత్రి

**అన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరంలోని సత్యదేవుడిని కుటుంబ సభ్యులతో కలిసి హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి దేవస్థానం ఇఒ కె.రామచంద్రమోహన్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మంత్రికి స్వామివారి జ్ఞాపికను, అమ్మవారి పట్టు వస్త్రాలను, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. అన్నవరం దర్శనానికి వచ్చిన మంత్రి అనితను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మంత్రి వెంట స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రెండోసారి దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా రామఫోసా



**జోహెన్‌బర్గ్ :** డెమొక్రటిక్ అలయన్స్ పార్టీ మద్దతుతో 71 ఏళ్ల సిరిల్ రామఫోసా రెండవసారి దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గత నెలలో జరిగిన ఎన్నికలలో 30 సంవత్సరాలలో మొదటిసారిగా పార్లమెంటరీ మెజారిటీని కోల్పోయిన తర్వాత ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఎవరితో భాగస్వామిగా ఉంటుందనే ఊహాగానాలకు డిఎ ఒప్పందంతో తెరపడింది. దీంతో 40% ఓట్లు సాధించిన ఎఎన్సీ, 22తో రెండో స్థానంలో నిలిచిన డీఏ, మరియు చిన్న పార్టీలతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అధ్యక్షుడు రమాఫోసా మాట్లాడుతూ కొత్త సంకీర్ణాన్ని అభినందించారు. మన దేశంలోని ప్రతి ఒక్కరి మంచి కోసం కలిసి పని చేయాలని ఓటర్లు ఆశిస్తున్నారని అన్నారు. ఎఎన్సీ సెక్రటరీ-జనరల్ ఫికిలే సంకీర్ణ ఒప్పందాన్ని "అద్భుతమైన అడుగు"గా పేర్కొన్నారు. ఎఎన్సీతో ఒప్పందాన్ని ధృవీకరించిన డీఏ నాయకుడు జాన్ స్టీన్‌హూసేన్ మాట్లాడుతూ.. నేటి నుండి డీఏ దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌ను ఐక్యత మరియు సహకార స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# కేరళలో భూకంపం



**త్రిసూర్ :** కేరళలోని త్రిసూర్, పాలక్కాడ్‌లలో భూకంపం సంభవించింది. ఉదయం 8.15 గంటల ప్రాంతంలో నాలుగు సెకన్ల పాటు ఆయా ప్రాంతాల్లో భూకంపం సంభవించింది. త్రిసూర్, పాలక్కాడ్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలలో రిక్టర్ స్కేల్‌పై 3.0 తీవ్రతతో భూప్రకంపనలు నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ నివేదించింది. గురువాయూర్, కున్నంకుళం, కందనాస్సేరి, వేలూరు, ముండూరు ప్రాంతాల్లో భూమి కంపించింది. వంటగదిలో కూర్చున్న పాత్రలు కింద పడ్డాయి. ఎరుమపెట్టి, కరియన్నూరు, వెల్లరకడ్, నెల్లికున్, వెల్లతేరి, మరతంకోడ్, కడంగోడ్, దేశమంగళం రీజియన్‌లలో భూమి కంపించింది. పాలక్కాడ్‌లోని తిరుమిటకోడ్‌లో స్వల్ప భూకంపం సంభవించింది. జిల్లా యంత్రాంగం అధ్యయనం చేయడానికి అధికారుల బృందాన్ని నియమించింది. తహసీల్దార్, జియాలజీ శాఖ అధికారుల నేతృత్వంలోని బృందం భూకంప ప్రభావిత ప్రాంతాలకు వెళ్లింది. రిక్టర్ స్కేల్‌పై 3.0 తీవ్రతతో కూడిన తేలికపాటి భూకంపం త్రిసూర్ మరియు పాలక్కాడ్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలను శనివారం, జూన్ 15న తాకినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

# మంత్రి కందుల దుర్గేష్‌ను సన్మానించి అభినందించిన టి కే విశ్వేశ్వర రెడ్డి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా రాజమహేంద్రవరం నగరానికి విచ్చేసిన కందుల దుర్గేష్ కి రాజ మహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సేవ చేస్తూ, పట్టువదలని వ్యక్తిగా,నిస్వార్ధంగా పనిచేస్తూ ఉండే కందుల దుర్గేష్ కి మంత్రి పదవి రావడం సముచితంగా ఉందని అన్నారు.కష్టపడి పని చేస్తే పదవులు వాటి అంతట అవే వస్తాయి అని దానికి నిదర్శనం కందుల దుర్గేష్ ని అన్నారు.

# ప్రమాద భరిత మలుపు, అనునిత్యం గండం,కల్వర్టు ఇరుకు

## వెళ్లేందుకు మార్గం కరువు,తక్షణం పునర్నిర్మాణం చేపట్టాలి...



**మండపేట విశ్వం వాయిస్ న్యూస్:**
మండపేట నియోజక వర్గంలో చాలా రోడ్ లు అద్వాన్నాం మారాయి. గత పాలకులు రహదారులు నిర్మాణం చేపట్టకపోవడం తో కొన్ని రోడ్ లు శిథిలమయ్యాయి.ముఖ్యంగా మండపేట మండలం మెర్నీ పాడు లో కల్వర్టు ఇరుకు గా మారి ప్రమాద భరితం గా వుందని అక్కడి ప్రజలు చెబుతున్నారు. ఈ ఏడాది లో అదే కల్వర్టు మలుపు వద్ద పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.ఇటీవల ఆటో కల్వర్టు లో పడిపోయింది.తరుచూ ద్విచ్రవాహనంపై వెళుతున్న వారు పడి పోతున్నారు.తీవ్ర గాయాలు పాలవుతున్నారు. మండపేట నుండి తాపేశ్వరం, వెలగ తోడు, పాల తోడు, వై సీతానగరం ప్రజలు రాజమహేంద్రవరం ఈ రహదారి లోనే ప్రయాణిస్తూ వుంటారు.నర్సరీ లు విస్తరించి వుండటం తో బెంగాల్, బీహార్ లతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్ళే భారీ వాహనాలు నిత్యం ఈ రోడ్డు లోనే రాక పోకలు సాగిస్తాయి. మురుగు కాల్వ పై వంతెన ఇరుకు గా వుండటం మలుపు తిరిగే చోట ఆక్సిడెంట్ లు నిత్య కృత్యం అయ్యాయి. ఇక పాల తోడు, వెలగ తోడు, మేర్ని పాడు, ఇప్పనపాడు రహదారి అద్వన్నం గా ఉంది. రోడ్ గోతులు మాయం గా మారింది. రాళ్ళు పైకి లేచిపోవడం తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక రాత్రి సమయం లో ఇక్కడ ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు పేర్కొన్నారు.తక్షణం రహదారి నిర్మించి, కల్వర్టు నూతనం గా నిర్మించాలని స్థానికులు కోరారు.


# అక్రమమైనింగ్ తవ్వకాలపై నకుల సురేష్ ఫిర్యాదు పై స్పందన





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం నల్లగొండ పంచాయితీ పరిధిలో సర్వే నెంబర్ 241 /3 లో జరుగుతున్న అక్రమ మైనింగ్ కొండ తవ్వకాలపై గౌరవ జాతీయ హరిత ట్రీబ్యునల్ నందు చిన్న కొండేపూడి కి చెందిన చిడిపి నకుల సురేష్ ఫిర్యాదు పై స్పందించి నల్లగొండ వద్ద మైనింగ్ చేస్తున్న వారికి నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ప్రతి వాదులుగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మరియు సీతానగరం మండల ఎమ్మార్వో ,ఎంపీడీవో, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ, సీతానగరం సబ్ ఇన్స్పెక్టర్, మరియు రఘుదేవపురమునకు చెందిన కోళ్ల ఫారం యజమాని పెందుర్తి హనుమంతరావు ఉన్నారు.ఈ కేసులో తదుపరి వాయిదా 8/7/ 2024 న గౌరవ జాతీయ హరిత ట్రీబ్యునల్ నందు జరుగుతుందని ఈ కేసులో కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం వృధా అవ్వడం పర్యావరణానికి పెనుముప్పు కలిగేటట్లు సహజ సిద్ధమైన గ్రామాలు కొండలు తవ్వేయ్యడం విషయంలో న్యాయం జరగాలని ప్రజా శ్రేయస్సు కోరి న్యాయపోరాటం చేస్తున్నానని నకుల్ సురేష్ పత్రికల వారికి తెలియజేశారు.

# రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ సత్కరించిన కనకాల రాజా బృందం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి తూర్పు గోదావరి జిల్లాకు విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కు జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ కే అర్ ఫ్రూట్ జ్యూస్ వ్యాపార వద్ద నగర తెలుగు దేశం పార్టీ నాయకులు కనకాల రాజా మంత్రి కందుల దుర్గేష్ బాణాసంచా కాల్చి అపూర్వ ఘనస్వాగతం పలికారు. కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. కనకాల రాజా మంత్రికి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.కనకాల రాజా మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు మంచి వ్యక్తికి నిడదవోలు అసెంబ్లీ సీటు కేటాయించి ఆ ప్రాంత ప్రజలు ఆయనను మంచి మెజారిటీతో విజయం పొంది ఏపై నారా చంద్రబాబునాయుడు కేబినెట్ లో మంత్రి పదవి అధిరోహించి రాజమండ్రి రావడం చాలా సంతోషం రాష్ట్రాన్ని మంచి అభివృద్ధి పధంలో నడిపిస్తారు అని ఆయన వ్యక్త పరిచారు.ఈ కార్యక్రమంలో కనకాల రాజా బృందం తదితర మిత్రులు పాల్గొన్నారు.

# నెహ్రూ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్లో పుస్తకాలు పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక 3వార్డు నెహ్రూ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు 3వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కుడుపూడి సత్తిబాబు మాజీ కార్పొరేటర్ బొమ్మనమైన శ్రీనివాస్, జక్కంపూడి అర్జున్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్స్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో అనుభక్తుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ముందు చూపుతో మీకు అధిక ప్రాధాన్యాన్ని తీస్తూ 16 వేల పైచిలుక ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా తొలి సంతకం చేశారన్నారు. దీన్ని గుర్తించి విద్యార్థులు కుషించి చదువుని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కే వి వి సత్యనారాయణ, అహ్మదునిషా, కొండపల్లి శ్రీదేవి, సాయి లక్ష్మీ, కుడిపూడి సరోజుని తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది నారాయణరెడ్డి ఇక లేరు



**మండపేట విశ్వం వాయిస్ న్యూస్:**
మండపేట పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది కే అర్ సి నారాయణ రెడ్డి శనివారం మృతి చెందారు. గత కొంత కాలం అనారోగ్యం తో ఇబ్బంది పడుతూ వున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆయన్ని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు.అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. నిబద్ధత, క్రమశిక్షణ కు మారు పేరుగా ఉంటూ దళిత,బడుగు బలహీనర్గాలకు అండగా వుండే ఆయన ఆలమూరు బార్ అసోసియేషన్ కు చైర్మన్ గా పనిచేశారు. ఆయన భార్య కొన్ని నెలల క్రితం మృతి చెందారు. నారాయణ రెడ్డి కి కుమారుడు, కుమార్తె వున్నారు. రాజరత్న్ బై పాస్ రోడ్ లోని ఆయన స్వగృహం లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. సాయంత్రం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన టిడిపి లీగల్ సెల్ కు సలహాదారుగా వుండేవారు. కాగా ఆలమూరు బార్ అసోసియేషన్ సభ్యులు సంతాపం తెలిపారు. ఆయన కు అత్యంత సన్నిహితులు ప్రముఖులు ఇనపకోళ్ళ రామకృష్ణ(ఐ ఆర్ కే), ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మునిసిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు సల్మాన్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రబ్బానీ, ఐ జె యు సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ హుస్సేన్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# ఈ నెల 17న బక్రీద్ పండుగ వేడుకలు మండపేటలో ప్రార్థనలకు సిద్ధం



**మండపేట విశ్వం వాయిస్ న్యూస్:**
ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే బక్రీద్ పండుగ ను 17 వ తేదీ సోమవారం నిర్వహించనున్నారు. డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట లో బక్రీద్ పండుగ ప్రార్థనలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు మండపేట హనఫీ అహలే సున్నత్ వల్ జమాత్ జామియా మస్జిద్ (పెద్ద మసీదు) ఇమామ్ గులాం మొహమ్మద్ ముర్షిద్ రజ్వీ పేర్కొన్నారు.మండపేట కలువ పువ్వు సెంటర్ లోని అత్యంత పురాతన జామియా మస్జిద్ షాపింగ్ కాంప్లెక్స్ పై ఉదయం 8 గంటలకు బక్రీద్ ప్రార్థనలు నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 7.30 కే అందరూ చేరుకోవాలని కోరారు.

**షాది ఖానా లో...**మండపేట రైతు బజార్ వద్ద వున్న ముస్లిం మైనారిటీల షాది ఖానా వద్ద మండపేట లోని మూడు మస్జిద్ ల ఆధ్వర్యంలో ఉదయం 7.30 కు బక్రీద్ పండుగ ప్రార్థనలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.మండపేట గాంధీ నగర్ లోని ఆల్ అమీనా మస్జిద్, సైదల్లి పేట లోని హజరత్ హంజా మస్జిద్, విజయ లక్ష్మి నగర్ లోని ఆల్ అక్సా మస్జిద్ లు జమాత్ లు కలిసి షాది ఖానా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తారు. ఉదయం నుండి కరాచీ సెంటర్ కు చేరుకొని ర్యాలీ గా రైతుబజార్ షాది ఖానా వద్ద కు చేరుకొని నమాజ్ ఆచరిస్తారు.

# అబ్బిరెడ్డి రామదాసు 75వ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం చెడీ తాలింఖానా గురువు అబ్బిరెడ్డి రామదాసు 75 వ జయంతి సందర్భంగా స్థానిక మహిపాల వీధిలో అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని నిమ్మకాయల జగ్గయ్య నాయుడు ప్రారంభించారు. అబ్బిరెడ్డి రామదాసు కుమారుడు అబ్బిరెడ్డి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ రక్తదాన శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ వారి పర్యవేక్షణలో 75 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వారిని అభినందిం చారు. అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పుస్తకాలు, యూనిఫామ్ లు వంటి సౌకర్యాలు కల్పించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధితులకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైందని ప్రశంసించారు.ఎ . ఎస్.ఎన్.కళాశాలకు చెందిన హెచ్.ప్రవల్లిక అనే ఇంటర్ విద్యార్థినికి అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో గంగుమళ్ల శ్రీనివాస్, దూడల ఫణి, తిక్కిరెడ్డి నేతాజీ, జంగా అబ్బాయి వెంకన్న, మండేలా బాబి, తిక్కిరెడ్డి ఆదినారాయణ, కర్రి రాఘవ, బండారు రాము, పల్నాటి వెంకటరమణ,చిక్కం సీతయ్య, మలిశెట్టి మూర్తి, నల్లా అజయ్, సంజయ్, నంద్యాల చంటి, సాధనాల వెంకన్న బాబు, తోట శ్రీనివాసరావు, ఆజాద్ ఫౌండేషన్ నాగ సుధా కొండ, చింతపల్లి చిన్న ఫ్రెండ్స్, నడింపల్లి వర్మ, కాకిలేటి దుర్గారావు, వాకాడ సుబ్రహ్మణ్యం ఫ్రెండ్స్, బట్టు పండు, అబ్బిరెడ్డి కుటుంబీకులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి మంత్రివర్గంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టం

పిఠాపురం నియోజకవర్గం ను ఆధ్యాత్మిక కేంద్రంగా టూరిజంగా అభివృద్ధి చేస్తాం
రెడ్ బుక్ ఉంటుంది దానిలోని అంశాలను చట్టం పరిధిలోనే అమలు చేస్తాం
5 సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది, కేవలం పవన్ కళ్యాణ్ వల్లే మంత్రిని కాగలిగాను
,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
పిఠాపురం నియోజవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగానూ టూరి జం గాను అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం పవన్ కళ్యాణ్ ప్రోత్సాహంతోనే తాను రాష్ట్ర మంత్రి పదవి పొందానని అన్నారు. రాష్ట్రంలో 5 సంవత్సరాలు అభివృద్ధి కుంటుపడిందని అన్నారు . రాష్ట్రంలో అభివృద్ధి కనిపించలేదని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవలంబించిన విధానాల వల్లే విసిగి పోయిన రాష్ట్ర ప్రజలు 164 సీట్లు ఇచ్చి కూటమి అభ్యర్థులను గెలిపించారని అన్నారు.గత ప్రభుత్వ నాయకులు వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని, ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి పథకాలు వివరించడం మాని కేవలం పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడిని విమర్శించడం, దూషణలకు దిగడం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీని పెన్షన్ రూ 3000 నుంచి 4000 చేశారని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి 3000 పెన్షన్ చేయడానికి 5 సంవత్సరాలు పట్టిందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై సంతకం చేశారని వివరించారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 5 ఫైల్స్ పై సంతకాలు చేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మిగిలిన హామీలు ఉచిత బస్సు సర్వీసులు , సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం తదితర అంశాలు మంత్రివర్గంలో చర్చించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల హామీలు పూర్తిస్థాయిలో పారదర్శకంగా అమలు చేస్తామని అన్నారు. పవన్ కళ్యాణ్ ఎంత నీ సిగ్గుగా సంది పేలాపన పేలుతున్నారని అన్నారు. ఆయన 151 సీట్లతో అధికారంలోకి వచ్చినప్పుడు ఈవీఎంల పై అనుమానం రాలేదని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో గొడ్డలి పెట్టు వంటిదని అన్నారు. ఆయన అధికారంలో ఉండగా సామాన్యుడి నుంచి ఉన్నత వర్గాల వరకు ప్రశ్నించే వారిని హౌస్ అరెస్టులు చేయడం ఎక్కువగా జరిగిందని అన్నారు. 5 సంవత్సరాలు కాలంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో తాను భాగస్వామ్యం కావడం అదృష్టమని అన్నారు . నా శాఖలకు సంబంధించి మన జిల్లాతో పాటు రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. టూరిజంగా సౌకర్యాలు లేనప్పటికీ గుజరాత్ టూరిజం హబ్ గా అభివృద్ధి సాధించిందని, అలాగే రాజస్థాన్ లో పూర్తి ఎడారి అయినప్పటికీ టూరిజం అభివృద్ధి చెందిందని అన్నారు. మన రాష్ట్రంలో కృష్ణ, గోదావరి, పెన్నా నదులు ఉన్నాయని వాటిని టూరిజంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గతంలో టూరిజం శాఖ మంత్రి చేసిన వారు పవన్ కళ్యాణ్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. నాపై నమ్మకం ఉంచి టూరిజం శాఖ కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నమ్మకం నిలబెట్టేందుకు టెంపుల్ టూరిజంగాను, ఎకో టూరిజంగాను రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నిడదవోలు నియోజకవర్గం అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని అన్నారు. రాబోయే రోజులలో రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని అన్నారని పేర్కొన్నారు. అయితే తమపై దాడులు చేసిన వారిని వదిలేస్తే అది అలవాటుగా మారుతుందని, దానిని నివారించేందుకు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. గోదావరి జిల్లాల బిడ్డగా తాను టూరిజం అభివృద్ధి కి కృషి చేస్తానని పేర్కొన్నారు. తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత రైతులకు సాగునీరు అందించేందుకు స్విచ్ నొక్కడం శుభసూచకమని అన్నారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించి జిల్లాకు వచ్చిన సందర్భంగా స్వాగత సత్కారాలు ఏర్పాటు చేసిన రాజమహేంద్రవరం నగర , రూరల్ నియోజకవర్గం జనసేన టిడిపి కూటమి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. టూరిజం శాఖ మంత్రిగా కోనసీమ ,తూర్పుగోదావరి జిల్లా తో పాటు రాష్ట్రం అంతా టూరిజం లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ, వై శ్రీను, యర్ర వేణుగోపాల్ నాయుడు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై అక్రమ ఆయిల్ వ్యాపారం...!

**జాతీయ రహదారి వాహనాల ఆయిల్ దోపిడీ,అన్నవరం - ధర్మవరం మధ్య 10 దుకాణాలు,అధికారం ఏ పార్టీదైనా షరా మామూలే పోలీస్, విజిలెన్స్, రెవిన్యూ శాఖలు అచేతనం**







**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి గడ్డ అంటే కల్తీ, నకిలీ, అక్రమ, తప్పుడు వ్యాపారాలు, రెవిన్యూ కొండలు మాయం, వ్యభిచార వృత్తి, పెట్రోల్, డీజిల్, నాఫ్తా, తారు వంటి ఇంధనాలు మొదలు కొని ఇనుము, సిమెంటు, ఇసుక, కంకర, మట్టి, వాహనాల బ్యాటరీలు, టైర్ల దొంగతనం, ప్రభుత్వ భూముల కబ్జాల వరకూ ఇక్కడ ఏదైనా సులువుగా సుసాధ్యమే. ఆరితేరిన నైపుణ్యం గల వ్యక్తులు కొందరు పెద్ద మనుషుల ముసుగులో ఇక్కడ అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నారు. స్వతంత్ర భారత దేశంలో 50 ఏళ్ళ నుంచి ఈ అక్రమ వ్యాపారాలు యధేచ్ఛగా కొనసాగు తున్నాయి. కాలక్రమంలో ఈ అక్రమ వ్యాపారాలు ఓ వృత్తిగా ఇంకా వారి భాషలోనే చెప్పాలంటే ఓ జీవన శైలిగా మారాయి. ఎండా, వానా, చలి అనకుండా రాత్రీ, పగలూ ఆరుగాలం శ్రమించి పని చేయటం, ఈ అక్రమ వ్యాపారాలను చూసీ చూడనట్టు పట్టించు కోకుండా ఉండడానికి ఈ అక్రమ వ్యాపారులు యధాశక్తి కప్పం చెల్లించడం వీరి నైజం అన్నది అందరికీ తెలిసీ ఓ బహిరంగ నిజం. కత్తిపూడిలో జరిగే అక్రమ వ్యాపారాల్లో ఆయిల్, ఇంధన వ్యాపారం ఒకటి. ఇది తూర్పుగోదావరి జిల్లాలో రోడ్డు, జలం రెండు మార్గాల్లోనూ నిత్యం జరుగుతోంది. భారత దేశంలో 29 రాష్ట్రాల్లో అతి పెద్ద ఎనిమిదవ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ ఆంధ్రప్రదేశ్ లో 947 కీలో మీటర్ల పొడవునా సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. ఈ తీర ప్రాంతంలో ప్రయాణించే ఓడల నుంచి అక్రమంగా ఇంధనాన్ని తస్కరించి నిత్యం వ్యాపారం చేస్తుంటారు. ఇది జల మార్గ అక్రమ ఇంధన వ్యాపారం. అలాగే ఒడిశా నుంచి విజయవాడ వరకూ ఉన్న 874.3 కిలో మీటర్ల 216 జాతీయ రహదారి ఉంది. ఈ రహదారిలో అటు, ఇటూ ప్రయాణించే వివిధ ప్రైవేటు వాహనాల నుంచి ఇంధనాన్ని తస్కరించి సాగేదే రోడ్డు మార్గ ఇంధన అక్రమ వ్యాపారం. ఇదే దారిలో తుని నుంచి యర్రవరం వరకూ తుని, ప్రత్తిపాడు నియోజక వర్గాల పరిధిలో తుని, తొండంగి, శంఖవరం, గొల్లప్రోలు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల పరిధిలో జాతీయ రహదారిని అనుకుని ఉన్న అన్నవరం, తమ్మయ్యపేట, కత్తిపూడి, ధర్మవరం, యర్రవరం గ్రామాల్లో 10 చోట్ల అక్రమంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక దుకాణాల్లో ఈ అక్రమ ఇంధన వ్యాపారం కొనసాగుతోంది. తుని, ప్రత్తిపాడు రెండు నియోజకవర్గాల్లోనూ ఈ అక్రమ వ్యాపారం వేళ్ళూనికొని ఉన్నప్పటికి ప్రత్తిపాడు నియోజక వర్గంలోనే ఎక్కువగా ఈ వ్యాపారం సాగుతోంది. ఈ నియోజక వర్గంలో శంఖవరం మండలం పరిధిలో అన్నవరంలోని శ్రీసత్యదేవా డిగ్రీ కళాశాల సమీపంలోను, కత్తిపూడి శివారు కాకినాడ వెళ్ళే దారిలో, కత్తిపూడి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న హైవే బ్రిడ్జి దాటి రాజమండ్రి వెళ్లే దారిలో జాతీయ రహదారి వాహన విశ్రాంతి బస మొదలుకొని ముందుకు నాలుగు దుకాణాలు ఉన్నాయి. అలాగే ప్రత్తిపాడు మండలం పరిధిలోని ధర్మవరంలో 1, ఏలేశ్వరం మండలం పరిధి లోకొచ్చే యర్రవరం జాతీయ రహదారి వంతెన దాటాక మరొకటి అక్రమ ఇంధన దుకాణాలు ఉన్నాయి. వీటన్నింటిలోనూ శంఖవరం మండలం కత్తిపూడి పరిధిలోని వ్యాపారం బాగా ప్రసిద్ధి.తెలుగు దేశం పార్టీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇలా ఏ పార్టీ అధికార పాలనా కాలంలోనైనా ఈ అక్రమ వ్యాపారాలు జోరుగా యధేచ్ఛగా మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. అయితే 2019 మే 25 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రభుత్వం వైఖరికి భయపడి అక్కడక్కడా ఒకటీ అరా వ్యాపారాలు అడపా దడపా కొద్ది రోజుల తాత్కాలికంగా ఆగినా తర్వాత ఈ వ్యాపారాలను మాత్రం యధావిధిగా కొనసాగుతున్నాయి. కత్తిపూడి అన్నవరం తేటగుంట గ్రామాల్లో జాతీయ రహదారిలో అక్కడక్కడా రోడ్డుకీ ఇరువైపులా గ్రీన్ దేరాలను కట్టి దుకాణాలు ఏర్పాటు చేసుకుని జాతీయ రహదారిపై వెళ్ళే వివిధ ట్యాంకర్ల రావాణా వాహనాలు నుంచి లారీ డ్రైవర్లతో కుమ్మక్కై ఆయిల్ను తీస్తూ తక్కువ ధరకు ఈ దుకాణాదారులు కొనుగోలు చేస్తున్నారు. లారీల్లోని డ్రమ్ముల నుంచి తారును కూడా తీస్తూ విచ్చల విడిగా వ్యాపారానికి కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో కొనసాగినట్టే ఈ ప్రభుత్వంలో కూడా కొనసాగుతుందా , లేక నియంత్రిస్తారా అనే ఆలోచన ప్రజల్లో ఉన్నది. తొండంగి ఆయిల్ మాఫియాలో కత్తిపూడి గ్రామానికి చెందిన కోటిపల్లి బుజ్జి ప్రముఖుడని ఆయన తోటి వ్యాపారస్తులు ఒక్క మాటలో తేల్చి చెప్పారు. వాహనాల యజమానులు, సరుకు వాస్తవం యజమానులు, ప్రభుత్వ అధికారుల కళ్ళు కప్పి రాత్రి, పగలూ కూడా విచ్చలవిడిగా కొనసాగిస్తున్న ఆయిల్ మాఫియా స్థావరాలను అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని లారీ ఓనర్స్ వాపోతున్నారు.

## టీడీపి విజయం పట్ల రాజమహేంద్రవరం 50వ డివిజన్లో విజయోత్సవ సంబరాలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :**

రాజమహేంద్రవరం 50వ డివిజన్ సి టి ఆర్ ఐలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీ అర్బన్ శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు అత్యధిక మెజార్టీ సాధించడం పట్ల 50వ డివిజన్లలో విజయోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ మహిళా కమిటీ నాయకురాలు ఆకుల విజయభారతి అధ్యర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు కాశి నవీన్ కుమార్, డివిజన్ అధ్య క్షులు మరుకుర్తి రవియాదవ్,డాక్టర్ రాయవరపు సత్యభామ,అనెం చిన్నా,చింతపల్లి నానీలు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాశి నవీన్ మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కొన్ని ముఖ్యమైన పథకాలకు సంతకాలు చేసి ప్రజలకు మేలు చేశారని అన్నారు. రవియాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు 4వ సారి ముఖ్యమంత్రిగా ఎన్నిక కాబడి ఆంధ్రప్రదేశ్ కి అభినవ నాయకుడు అయ్యాడని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపచేస్తా రని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళలు అలజింగి పార్వతి,కోటిబాబు దేవలంక రాంబాబు, సునీత, సుజాత, తులసి, జయమ్మ, మహాలక్ష్మి, భూలక్ష్మి, సక్కుబాయి, పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం మండలంలో ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చినకొండేపూడి గ్రామము నుండి పెద్ద కొండేపూడి, చీపురుపల్లి ,నాగంపల్లి గ్రామాలకు రహదారి కిరువైపులా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీనివలన ప్రయాణికులు వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు .అధికారులు దీనిపై స్పందించి చెట్లను తొలగించి స్తంభాలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నిత్యం సమాజ హితం కోసం పరితపించే విశ్వేశ్వరరెడ్డి డాక్టరేట్ రావడం అభినందనీయం

**- అభినందన సత్కారసభలో పేపర్ మిల్లు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రశంస**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

ఎవరికి ఏ ఆపద వచ్చినా మానవతా దృక్పథంతో ఆదుకునే మంచి మనిషి టీకే విశ్వేశ్వర రెడ్డి అని పేపర్ మిల్లు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కొనియాడింది. రాజమహేంద్రవరం గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి కిఇటీవల డాక్టరేట్ వచ్చిన సందర్భంగా శనివారం స్థానిక పేపర్ మిల్లు ఎదురుగా ఉన్న కృష్ణ సాయి కల్యాణ మండపంలో ఆయనకు అభినందన సత్కారం నిర్వహించారు.సభకు సంఘం కార్యదర్శి ఎస్.పి.ఎన్ దొర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ మిల్లు లో ఇంజినీర్ గా పనిచేసిన విశ్వేశ్వర రెడ్డి అటు ఆఫీసర్స్ అసోసియేషన్ ను ముందుకు నడుపుతూనే మరో వైపు పేపర్ మిల్లు కార్మికుల హక్కుల కోసం పాటు పడ్డారని ప్రశంసించారు.ప్రవృత్తిగా తను రాజకీయ రంగాన్ని లాభాపేక్ష లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించుకున్నారని చెప్పారు.నిత్యం సమాజ హితం కోసం పరితపించే ఆయనకు గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయమన్నారు.తమ అసోసియేషన్ కు విశ్వేశ్వర రెడ్డి గౌరవ అధ్యక్షులు గా ఉండడం గర్వ కారణం అని అన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు టీకేను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.సన్మాన గ్రహీత విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాలుష్య గోదావరి నీటిని పరిశుభ్రమైన తాగు నీరుగా మార్చేందుకు నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.పేపర్ మిల్లులో తామంతా ఏక తాటిపైకి వచ్చి ఒక కుటుంబంలా పనిచేశామని ఆయన గుర్తు చేస్తూ భావోద్వేగంతో కంటతడి పెట్టారు. ఈ సభలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎస్.వి.రెడ్డి, సంయుక్త కార్యదర్శి సీహెచ్.ఎస్.వీరభద్రం,కోశాధికారి బి.అప్పారావు,కె.సుధాకర్ పట్నాయక్, ఎన్.అప్పారావు,ఫణీంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి విజయంపట్ల రెల్లి సంక్షేమ సంఘం హర్షం..

**- ఇక రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి**
**- ఆదిరెడ్డి, గోరంట్ల, పురంధేశ్వరి,దుర్గేష్ కు ప్రత్యేక అభినందనలు**
**- కూటమి గెలుపునకు కృషి చేసిన రెల్లి కులస్తులకు ధన్యవాదాలు**
**- రాష్ట్ర అధ్యక్షుడు నీలాపు వెంకటేశ్వరరావు**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

రాష్ట్రంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి అఖండ విజయం సాధించడంపట్ల రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలాపు వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తంచేశారు.సంఘ నాయకులతో కలిసి శనివారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తమ సంఘం తరుపున కూటమికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.తాము ఇచ్చిన "రెల్లి పిలుపు" నకు స్పందించిన రెల్లి కులాల పెద్దలు,రెల్లి సోదర సోదరీమణులు కూటమి ఘన విజయానికి కృషి చేసినందుకు వారందరికీ నీలాపు వెంకటేశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో 71,404 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన ఆదిరెడ్డి శ్రీనివాస్,రూరల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన సీనియర్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎంపీగా భారీ మెజారిటీతో విజయం సాధించిన దగ్గుబాటి పురంధేశ్వరి, నిడదవోలు నుంచి విజయం సాధించిన కందుల దుర్గేష్ కు రెల్లికులాల సంక్షేమ సంఘం తరుపున, స్థానిక 15 వ వార్డు తరుపున ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలుతెలియజేశారు.

అలాగే రాష్ట్ర వ్యాప్తంగా గెలిచిన కూటమి అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. కొత్త ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలోసర్వతోముఖాభివృద్ధి సాధించాలని నీలాపు వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు.సంక్షేమం, అభివృద్ధి జరగాలని,యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కొలువుతీరిన కొత్త ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్ష లు,ఆశయాలు మేరకు పని చేస్తుందన్న ఆశాభావాన్ని నీలాపు వెంకటేశ్వరరావు వ్యక్తం చేశారు.విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బంగారు తాతారావు,రెల్లిసంఘం పెద్దలు ముత్యాల పెద్దబాబు, రాష్ట్ర కోశాధికారి బంగారు నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు బంగారు అప్పారావు,చెన్నా రమణ,15 వ వార్డు నాయకుడు కారింగి వీర్రాజు,రెల్లి నాయకుడు కోనా హేమంత్, సంఘం నగర కార్యదర్శి బంగారు రాజ్ కుమార్,నగర ఇన్చార్జి సంగిరెడ్డి దుర్గా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

**- ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎటపాక మండల కేంద్రంలో అకస్మాత్తుగా శుక్రవారం సాయంత్రం వచ్చిన గాలి దుమారం , వర్షానికి గ్రామంలోని రాయిని లక్ష్మి అనే వివాహిత ఇల్లు కూలిపోవడంతో , ఆ కూలిన రేకులు లక్ష్మిపై పడటం వల్ల తలకు బలమైన గాయం అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , పంచాయితీ కార్యదర్శి వి.పద్మావతి సకాలంలో స్పందించి లక్ష్మికి మెరుగైన వైద్యం అందించి , రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేసి , లక్ష్మి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , వార్డు సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పొదెం**
**- వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**




**భద్రాచలం,విశ్వం వాయిస్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు భద్రాచలం మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం భద్రాచలం పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు , టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్య గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి భట్టి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్ , సీనియర్ నాయకులు రౌతు నరసింహరావు , బంధం శ్రీనివాస్ గౌడ్ , తమ్మల్ల వెంకటేశ్వరరావు (టీవీ), సుంకర శేషు , గానుగ రమణ , సేవాదళ్ ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ కుమార్ , సేవల మండల అధ్యక్షులు శీలం రామ్మోహన్ రెడ్డి , కాపుల శ్రీను (ఏసు) , కురుస చిట్టిబాబు , యూత్ కాంగ్రెస్ నాయకులు చింతిరాల సుధీర్ కుమార్ , హలీం , వాసిరెడ్డి సాంబశివరావు , కోలపూడి వరుణ్ , నాయుడు , ఆర్టీసీ ఐఎన్టీయూసీ నాయకులు సింగు , శ్యామల శ్రీనివాస్ , మణి , నితిన్ , అవినాష్ , స్వరూప్ , సోషల్ మీడియా ఇన్చార్జి సిద్ధి గణేష్ , మణి , మహిళా నాయకులు సరిత , హసీనా , వసీమా , జయ తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు



**కాజులూరు మండలం,విశ్వంవాయిస్న్యూస్:**

కాజులూరు మండల చేదువాడ గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన రామచంద్రపురం సీనియర్ జర్నలిస్ట్ అయిన గెద్దాడ సుదర్శన్ రావు కుటుంబాన్ని పీ డీ ఎస్ యూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయకులు బి.సిద్ధూ,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంట పల్లి భీమ శంకరం,ఐ ఎఫ్ టీ యూ చింతా రాజారెడ్డి మరియు కాజులూరు మండల సీనియర్ ఈనాడు విలేకరి రెహమాన్,సేవారత్న కడలి రాంపండు తదితరులు పరామర్శించారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఇంజినీర్స్ చార్మ్ వరల్డ్ రికార్డుకు మండపేట విద్యార్థి



**మండపేట విశ్వం వాయిస్ న్యూస్:**

మండపేటకు చెందిన పి ఎం పి అసోసియేషన్ సభ్యులు నరేష్ కుమార్ కుమారుడు సంజయ్ కుమార్ ఇంజినీర్స్ చార్మ్ వరల్డ్ రికార్డు కు ఎంపికైనట్లు తెలిపారు. సెంటెన్స్ స్కూల్లో ఎనిమిదోవతరగతి చదువుతున్న విద్యార్థి వి సంజయ్ కుమార్ ఎలక్ట్రానిక్ కీబోర్డ్ మ్యూజిక్ లో హెలెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు దండంగి అగస్టీన్ ఆద్వర్యంలో ఉత్తమ ప్రతిభ సాధించాడు. గోల్డ్ మెడల్,బ్యాడ్జి,సర్టిఫికేట్ విజయవాడలో అందుకున్నాడు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆశీర్వాదాలు అందజేశారు. వేగుళ్ల మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు కళలలో కూడా ప్రతిభ కనబరచాలని మరిన్ని ప్రశంసా పత్రాలు అందుకోవాలని ఆశీర్వదించారు. చిన్ననాటి నుండే చదువుతోబాటు కళలలో వాయిద్యాలు నేర్చుకోవడంలో ప్రోత్సాహం తల్లిదండ్రులు ఇవ్వడం వల్ల ఇంత స్థాయికి ఎదిగాడని తల్లిదండ్రులను జోగేశ్వరరావు ప్రశంసించారు. పియంపి జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ అభినందనలు తెలియజేసారు.

## సీతానగరం రోడ్డు సహా పెండింగ్ లో ఉన్న రోడ్ల పనులను సత్వరం పూర్తి చేయాలి

### రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్ల పనులను సత్వరం పూర్తి చేయాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రోడ్లు, రవాణా సదుపాయాలు అందించడమే ప్రధాన కర్తవ్యంగా స్పష్టం చేసారు. శనివారం తన కార్యాలయంలో ఆర్ %డ% బి అధికారులతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గం నుండి రోడ్ల పరిస్థితి, పెండింగ్ పనులు , బిల్లులకు సంబంధించి బకాయిలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షలో ఆర్ %డ% బి ఈఈ ఎస్.బి.వి.రెడ్డి, డిఈఈ బివి మధుసూదనరావు రాజానగరం, సీతానగరం , కోరుకొండ మండలాల్లో రోడ్ల పనుల పరిస్టితి, పెండింగ్ నిధులు, కోర్టు కేసులు తదితర అంశాలను ఎమ్మెల్యే బత్తుల దృష్టికి తీసుకువచ్చారు. సీతానగరం రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రస్తుత పరిస్తితిని వివరించారు. రాజమండ్రి, చినకొండేపూడి రోడ్డు సీతానగరం మండలం పరిధిలో 13 కి.మీ.పరిధిలో రోడ్డు నిర్మాణం అంచనా 70 కోట్లు కాగా సవరించిన అంచనాల ప్రకారం 104 కోట్ల రూపాయలకు ఆమోదం పొందవలసి ఉందని అధికారులు తెలిపారు. సీతానగరం రోడ్డుకు సంబంధించి సమగ్రమైన వివరాలతో ప్రతిపాదనలు సిద్దం చేసి తనకు అందించాలని ఎమ్మెల్యే బత్తుల ఆదేశించారు. సీతానగరం రోడ్డు నిర్మాణం వేగంగా పూర్తి చేయడానికి, కోర్టు కేసులు, డ్రైనేజిల నిర్మాణం, డ్రైనేజిలపై కవర్ స్లాబ్ పనులు సమస్యలను సత్వరం పరిష్కరించేదుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బత్తుల తెలిపారు. అయితే వీటికి సంబంధించి నివేదికలు సమగ్ర వివరాలతో అందించాలని అన్నారు. బొబ్బిల్లంక, జాలిముడి, కాటవరం, మునికూడలి, రాజంపేట, వెదుళ్ళపల్లి, ఇనుగంటివారి పేట, ముగ్గళ్ళ, రఘుదేవపురం, సీతానగరం గ్రామాల వారీగా రోడ్ల పరిస్థితులను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్షించారు. బొబ్బిల్లంక పిహెచ్ సి నిర్మాణం నిధులు లేక ఆగిపోయిందని దీనికి సంబంధించి నివేదిక తనకు ఇస్తే పునర్నిర్మాణం కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని, ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్ళి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వంలో బిల్లులు చెల్లించక రాజానగరం నియోజకవర్గం పరిధిలో పలు రోడ్ల నిర్మాణాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని వాటికి సంబంధించి సమగ్ర వివరాలతో నివేదిక అందిస్తే బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ లు పుల్లారెడ్డి, సత్యనారాయణతో పనుల విషయమై ఎమ్మెల్యే బత్తుల మాట్లాడారు. రాజమండ్రి – చినకొండేపూడి రోడ్డు, రాజమండ్రి–కేశవరం రోడ్లు , సంపత్ నగర్ గ్రామా పరిధిలో సిసి డ్రైన్ల ప్రగతిని ఎమ్మెల్యే బత్తుల సమీక్షించారు. న్యూ డెవలప్మెంట్ బ్యాంకు (ఎన్ డి బి) పథకం కింద రాజానగరం వెస్ట్ గానుగూడెం రోడ్డు, రాపాక–చినకొండేపూడి రోడ్డు, రాజమండ్రి గోకవరం ముగ్గళ్ళ రోడ్డు పనుల పరిస్థితిపై ఎమ్మెల్యే బత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రఘుదేవపురం గోకవరం రోడ్డు పనులకు వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ బి కోరుకొండ ఎఈఈ జి. వీరన్నబాబు, రాజానగరం ఎఈఈ వి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## మహారాజశ్రీ అమలాపురం టౌన్ పోలీసు సర్కిల్ ఇనస్పెక్టరు వారి దివ్యసముఖమునకు

మండలం, రాజోలు గ్రామం,
దొరగారితోట, డోర్ నెం.1-43రు కాపురస్తులు కానూరి యస్.వి.యస్.ఆర్. స్వామినాయుడు
గారి భార్య కానూరి విజయలక్ష్మి, ఆధార్ నెంబర్ : 758946317274, వ్రాసుకొను

### రిపోర్టు విన్నపములు.

అయ్యా,

నేను రాజోలులో నివాసం ఉంటున్నాను. నేను ది.03-02-1987వసం.తేదీన కాకినాడసబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీ సులో దస్తావేజు నెం.946/1987రుగా రిజిస్టర్ కాబడిన క్రయదస్తావేజురీత్యా పాలిక అప్పారావు వగైరాల వద్ద కొంతఆస్థిని కొనుగోలు చేసియున్నాను. దర్మిలాసదరు ఆస్థినినా కుమార్తె బోణం శైలజకు ది.21-06-2023వ సం.తేదీనకాకినాడ సబ్‌రిజిస్ట్రార్‌వారి ఆఫీసులో దస్తావేజు నెం. 2653/2023రుగా రిజిష్టర్‌కాబడిన దానపట్టా దస్తావేజు రీత్యాదఖలు పరచినాను.సదరు దానపట్టా వ్రాయించుసమయములో నాకుమార్తెకు సదరుక్రయ దస్తావేజు జిరాక్స్ కాపీని ఇచ్చియున్నాను. నేను ది.25-03-2024వ సం. తేదీనసదరు ఒరిజనల్ దస్తావేజును ఒక కవరులో ఉంచుకొని అనకాపల్లిలో ఉన్న నాకుమార్తెకు అందజేయుటకురాజోలు నుండి బయలుదేరి అమలాపురం రాగా గడియారస్థంభం సెంటర్లో సదరు దస్తావేజు ఉన్న కవరు పడిపోయినది. నేను అమలాపురం బస్టాండు వెళ్ళిన తరువాత సదరు విషయం గమనించియున్నాను. నేను కంగారుపడి దారిపొడవునా వెతికిననూ నా కవర్ గాని, సదరు దస్తావేజు గాని కనిపించలేదు. సదరు దస్తావేజు నాకు ముఖ్య అవసరముఅయివున్నది. నేను సదరు దస్తావేజును హామీగా పెట్టి ఎవ్వరి వద్దనూ ఋణము పొందలేదనీ, సదరు ఆస్థిని ఎవ్వరివద్దనూ తనఖా పెట్టలేదనీ మరియు సదరు ఆస్థిపై ఏ విధమైన ఆర్థికపరమైన లావాదేవీలులేవనీ మీకుతెలియజేయుచున్నాను. కాబట్టి శ్రీవారు కరుణించి ఈవిషయంపై దర్యాప్తు జరిపించి నేను పోగొట్టుకున్న ది.03-02-1987వ సం. తేదీన కాకినాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం. 946/ 1987 రుగా రిజిష్టర్ కాబడిన క్రయదస్తావేజు యొక్క ఆచూకీకి తగు చర్యలు తీసుకొనవలసినది గాకోరిప్రార్థించుచున్నాను.

**చిత్తగించవలెను**
**తమ విధేయురాలు,అమలాపురం,**

## గోడి బాలికల గురుకుల పాఠశాలలో తుప్పలు తొలగింపుకు చర్యలు

### ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

గోడి గ్రామంలో గల బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో పెరిగిన తుప్పలు , పిచ్చి మొక్కలు తొలగించడానికి చర్యలు చేపట్టాలని తద్వారా విద్యార్థినులకు ఇబ్బంది లేకుండా ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఉపాధి హామీ ఏ పి ఓ శ్రీను బాబు ను ఆదేశించారు.శనివారం గోడి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి, సిబ్బంది ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ను కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి తుప్పలు తొలగింపు కు సహకారం అందించాలని అభ్యర్థించగా వెంటనే ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా నీటి సమస్య, కాలిపోయిన సీలింగ్ ఫ్యాన్ లు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం విషయంలో ఉన్నతాధి కారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎంపిడిఓ వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఏ పి ఓ శ్రీను బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## 99 వారం సాగిన సాయిప్రియ సేవా సమితి అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు కలిపి పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హెూల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 89 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 2 గంటల మధ్య మొత్తం 630 మందికి అన్నదానం చేసారు. భారీగా ఎండలు కాస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఆహార వడ్డనలో స్వచ్ఛంద సేవలను అందించిన వారిని జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులైన వారు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

## రాష్ట్ర మంత్రులు లోకేష్ అచ్చెన్నలకు శుభాకాంక్షలు

### తెలిపిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**

మంత్రులుగా రాష్ట్ర అభివృద్ధికి, తమ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడులను కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి,కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి దంపతులు కోరారు. విజయవాడలోని ఉండవల్లిలో మానవ వనరుల అభివృద్ధి, విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్–కమ్యూనికేషన్స్, రియల్ టైం గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ను, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును వారి స్వగృహాల్లో విడివిడిగా పిల్లి దంపతులు నియోజక వర్గ టిడిపి శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేసి సాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు లోకేష్ , అచ్చెన్నాయుడు పిల్లి దంపతులను అభినందించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఎంతో కష్టించి కూటమి అభ్యర్థి పంతం నానాజీకి జిల్లాలో అత్యధిక మెజారిటీతో ఘన విజయాన్ని అందించారన్నారన్నారు. వారి వెంట మాజీ కార్పొరేటర్ పాలిక ఉషా రాణి, నాయకులు తాతపూడి రామకృష్ణ, మద్దూరి స్వామి, బుంగా సింహాద్రి, కొమిరిశెట్టి నరసింగరావు, ఎలగా లోవరాజు, గుబ్బల సత్తిబాబు, తోలుం రామకృష్ణ, పేపకాయల సత్తిబాబు, వాసంశెట్టి సతీష్, దొమ్మేటి వెంకట రమణ తదితరులు ఉన్నారు.



## మండపేటకు పద్నాలుగు మంది కమిషనర్‌లు

### పారిశుధ్యంలో వెనుకబాటు...

**సమయం ఇస్తా సరిదిద్దుకోవాలి,అభివృద్ధి లో పరుగు పెట్టాలి,పురపాలక సమీక్షలో ఎమ్మెల్యే వేగుళ్ల...**



**మండపేట విస్,విశ్వం వాయిస్ న్యూస్:**

మండపేట మొత్తం 14 మంది కమిషనర్ లు వున్నారని సచివాలయం అడ్మిన్ లను ఉద్దేశించి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చలోక్తి విసిరారు. మండపేట పురపాలక సంఘం కార్యలయం లో శనివారం మునిసిపల్ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, సచివాలయం అడ్మిన్‌లు సమీక్ష సమావేశం నిర్వహించారు. మండ పేట మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ తో కలిసి ఆయన ఈ సమీక్ష లు పాల్గొన్నారు. వైసిపి కి చెందిన చైర్ పర్సన్ పతివాడా నూక దుర్గా రాణి, వైస్ చైర్మన్ లు వేగుళ్ల నారాయణరావు, పిల్లి గణేష్ లు ఎమ్మెల్యే ను దుస్సాలువా తో సత్కరించారు.అనంతరం మునిసిపల్ కమిషనర్ బి రాము ఎమ్మెల్యే కు నోట్ పుస్తకాలు అందజేశారు.అనంతరం అందరూ బుక్స్ ఎమ్మెల్యే కు ఇచ్చి తమ శుభాకాంక్షలు తెలిపారు.స్వీట్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండపేట లో ప్రతి అడుగు తనుకు తెలుసునని అన్నారు. మండపేట కు పారిశుధ్య నిర్వహణ కు మంచి పేరు ఉండేదన్నారు.ఇప్పుడు ఏకంగా 14 మంది ఎడ్మిన్ లు,యువకులు అయి ఉండి కూడా పారిశుధ్య నిర్వహణ సరిగా చేయడం లేదనీ పేర్కొన్నారు.అందరికీ సమయం ఇస్తున్నానని మార్పు తెచ్చే విధంగా ఉండాలన్నారు.అభివృద్ధి లో పరుగులు పెట్టాలని కోరారు.ఎక్కడైనా అలసత్వం ఉంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు.మునిసిపల్ రెవెన్యూ, పట్టణ ప్రణాళిక,పారిశుధ్యం, సాధారణ పరిపాలన,ఇంజినీరింగ్ శాఖ ల పై విడి విడిగా సమీక్షించారు. మండపేట లో సిద్ధంగా వున్న క్రైస్తవ కమ్యూనిటీ హాళ్ల ను తక్షణం ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పట్టణ ఇంజినీరింగ్ పనులు వివరాలు డి ఇ శ్రీనివాస్ ఎమ్మెల్యే కు వివరించారు.మునిసిపల్ మేనేజర్ తాతపూడి కనక రాజు నేతృత్వం లో ఉద్యోగుల సంఘం నేత యర్రా రాజశేఖర్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. మునిసిపల్ అర్ ఓ శాస్త్రి నోట్ పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో సిబ్బంది,ఉద్యోగులు హాజ రయ్యారు.

## ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం

- మరిచిపోతున్న నేటి తరానికి తెలియజేద్దాం
- ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం ముందుకు రావడం చాలా సంతోషం,భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఆదివాసి గిరిజన కుటుంబాల జీవన మనుగడను కొనసాగించే సంస్కృతి , సంప్రదాయాలను మరిచిపోతున్న ఆదివాసిగూడెంలలో నేటి తరానికి తెలియజేయడానికి ఒక వినూత్న ప్రయత్నంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం ముందుకు రావడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం నాడు తన చాంబర్లో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కత్లే శ్రీధర్ బృందం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అంతరించిపోతున్న ఆదివాసి కళలపై ఆదివాసులకు అవగాహన పరుస్తూ వారిని ఆదివాసీ సంస్కృతి నృత్యాలను నేర్పిస్తూ సంస్కృతి సంప్రదాయాల పట్ల కళ నైపుణ్యాన్ని పెంచే విధంగా కృషి చేయడమే కాక దీనిపై డాక్యుమెంటరీ చేసి భావితరాలకు అందించే ఉద్దేశంతో ముందుకు రావడం చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా వారిని అభినందించి సంస్కృతి సాంప్రదాయాలను ఆదివాసి గిరిజన కుటుంబాలు కాపాడుకునే విధంగా గిరిజన యువకులు ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ గురుకుల వెంకటేశ్వరరాజు , ఆదివాసి కళా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సోయం విక్రమ్ , ఐటీడీఏ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి , రేలా కళా బృంద నాయకురాలు సుధారాణి , కార్యదర్శి ఆనంద్ , తిరుపతి , అభిరామ్ , తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు చిన్నారులందరూ బడిలోనే చదువుకోవాలి ప్రతి విద్యార్థికి విద్యాకానుక అందజేయాలి

**విద్యాప్రవేష్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి డీఈవో కమలకుమారి**





**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:**

బడిఈడు వయస్సు ఉన్న చిన్నారులు శతశాతం పాఠశాలలోనే చదువుకోవాలని, బడి బయట ఏ ఒక్క విద్యార్థి ఉండకూదని జిల్లా విద్యాశాఖాధికారిని ఎం.కమలకుమారి పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ కిట్ మండల స్టాక్ పాయింట్‌ను స్టేట్ అబ్జర్వర్ మాధవీలతతో కలిసి ఆమె శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో కమలకుమారి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు చిన్నారులు బడిలో ఉండే విధంగా 'నేను బడికి పోతా' అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ నెల 19వ తేదీ వరకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాల పరిధిలో నిర్వహించాల్సి ఉందన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి స్టూడెంట్ కిట్‌ను అందజేయాల్సి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 22 మండల స్టాక్ పాయింట్లలో స్టూడెంట్ కిట్లలో భాగంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు చేరుకున్నట్లు తెలిపారు. షూస్ కూడా పూర్తి సస్థాయిలో చేరుకోగా, ఇంకా యూనిఫామ్, స్కూల్ బ్యాగ్స్ వెండర్స్ నుంచి మండల స్టాక్ పాయింట్లకు రావాల్సి ఉందన్నారు. స్టూడెంట్ కిట్లలో ఇతర సామగ్రి రాగానే పూర్తి స్థాయి కిట్లను విద్యార్థులకు అందజేస్తామని, ఈలోగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు వెంటనే విద్యార్థులకు అందజేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాక్ పాయింట్‌ను ఆమె తనిఖీ చేసి, వస్తువుల నాణ్యతను పరిశీలించారు. విద్యాప్రవేష్‌ను అంకితభావంతో అమలు చేయాలి: పాఠశాలల్లో ఒకటవ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న విద్యాప్రవేష్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అంకితభావంతో అమలు చేయాలని డీఈవో కమలకుమారి పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న 1,240 ప్రాథమిక, 86 ప్రాథమికోన్నతపాఠశాలల్లో ఒకటవ తరగతికి విద్యాప్రవేష్ కార్యక్రమం అమలు చేయాలన్నారు. 90రోజుల పాటు రోజువారీ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా విద్యార్థుల్లో తెలుగు, గణితం అంశాల్లో ఫౌండేషన్ వేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో ఉపాధ్యాయులు నిర్వహిస్తే, కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట సమగ్ర శిక్షా సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం, ఏఎంవో పి.రాంబాబు, మండల విద్యా శాఖ అధికారులు పి.షాలెంరాజు, పి.సుబ్బరాజు, పాఠశాల హెచ్ఎం బి,అప్పాజీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వి.నాగేశ్వరి, సీఆర్ఎంటీలు పి.శ్రీనివాసరావు, ఎ.వెంకటజ్యోతి, ఎం.కుమారి, వై.అపర్ణ తదితరులున్నారు.

## డుంబ్రిగుడ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

**డుంబ్రిగుడ , విశ్వంవాయిస్ న్యూస్ :**
డుంబ్రిగుడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ స్వామినా యుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేక రులతో మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యా ర్థిని, విద్యార్థులు కళాశాల యాజమాన్యం నిర్దేశించిన ఆ యా గ్రూపులలో చేరాలనుకుంటే డుంబ్రిగుడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అనంతరం జూనియర్ కళాశాల హెచ్ డబ్ల్యు ఓ అధికారి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వసతి సౌకర్యం కూడా ఉందని ఆయన చెప్పారు.





## మంత్రులతో మాట మంతి....!

### కంచరాపు శ్రీనివాసరావు

**ఆనందపురం,విశ్వంవాయిస్ న్యూస్ :**
ఆనందపురం మండలం మరియు వెల్లంకి పంచాయతీ సమస్యలపై స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ ( సూపర్ సర్పంచ్) కంచరాపు శ్రీనివాసరావు పలువురు రాష్ట్ర మంత్రులను కలుసుకొని నివేదించారు. ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రిసవిత, జలవనరుల శాఖ మంత్రి నిమ్మకాయల రామునాయుడు, ఇంధన వనరుల శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసి ప్రధాన సమస్యలపై నివేదించారు. ఈ మేరకు కంచరాపు శ్రీనివాసరావు విశాఖ టుడే ప్రతినిధితో మాట్లాడి విషయాన్ని తెలిపారు. పార్టీ విధేయుడిగా తన వంతు సేవలు అందిస్తానన్నారు.
ఆనందపురం మండలంలో నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని వారి ఆకలి దప్పికలు తీర్చేందుకు వేములవలస కూడలిలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తుందని శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు.



## ఆగని "వాసుపల్లి" సేవలు

**- రూ.10,000 ఆర్థిక సాయంతో కార్యకర్తకు భరోసా...**

**విశాఖపట్నం,విశ్వంవాయిస్ న్యూస్ :**
నిత్య ప్రజా సేవకుడు, దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కార్యకర్తకు రూ. 10, 000 ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. ఓటమి చెందినప్పటికీ ప్రజలు కార్యకర్తలే దైవంగా భావించే వాసుపల్లి తన సేవలు కొనసాగిస్తున్నారు. ఈ మేరకు 33 వ వార్డు పిల్లి వారి వీధి కు చెందిన కొల్లు సత్యవతికి అనారోగ్యం చెందడంతో వార్డు నాయకులతో కలిసి శనివారం ఉదయం ఇంటికి వెళ్లి భరోసా కల్పించారు. కష్టమంటే ఎప్పుడు ముందు ఉంటానని, కార్యకర్తలే తనని ముందుండి నడిపించారని, అలాంటి వారికి తాను ఎప్పుడు అండగా ఉంటానని వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో అల్లిపురం వెంకటేశ్వర స్వామి అలయ కమిటీ చైర్మన్ బొడ్డేటి కిషోర్ ,రమేష్, రాము బొడ్డేటి ప్రసాద్, లండా రమణ, నీలకంఠం, వాసుపల్లి నారా యణరావు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్‌కి ఘనంగా సన్మానం

**అనకాపల్లి, విశ్వంవాయిస్ న్యూస్ :**



అనకాపల్లి ఎంపీ సి ఎం రమేష్‌ని ఘనంగా సన్మానించిన బిజెపి జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీరావు, జిల్లా మీడియా పేనలిస్ట్ వెన్నా శ్రీరామూర్తి, సీ అధ్యక్షులు ప్రసాద్ లు అనకాపల్లి ఎంపీగా సంచలన విజయం సాధించిన ఎంపీ సి ఎం రమేష్ మొట్టమొదటి సారి విశాఖ వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి మరియు డెమోక్రటిక్ స్టీల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ బొండా యల్లాజీరావు, జిల్లా మీడియా పేనలిస్ట్ వెన్నా శ్రీరామూర్తి, స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ అధ్యక్షులు కె వి డి ప్రసాద్ లు స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో మెర్జ్ చేసే విదంగా కృషి చేసి, కార్మికులు, అధికారులకు సకాలంలో జీతాలు వచ్చే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించడం జరిగింది. ప్లాంట్ ను పరిరక్షించడం ద్వారా ఈ ప్లాంట్ కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని, మీ నియోజకవర్గం పరిధిలో కూడా ప్లాంట్ ఉన్న కారణంగా సమస్య పరిష్కారం అయితే మీకు నిర్వాసితులు, కార్మికులు, అధికారులు ఋణపడి ఉంటారని అన్నారు. దీనిపై చాలా సానుకూలంగా స్పందించి ప్లాంట్ పరిరక్షణ కొరకు కట్టుబడి ఉన్నానని తప్పనిసరిగా ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలలో ఇది కూడా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెందుర్తి కన్వీనర్ గొర్లి రామునాయుడు, సీనియర్ బిజెపి నాయకులు శిరసపల్లి నూకరాజు, మండల అధ్యక్షులు కానూరు అప్పలరాజు, సోమశేఖర్, రామునాయుడు, రాజశేఖర్ లు ఉన్నారు.

## డిఎస్సీ అభ్యర్థులకు ఆల్ ద బెస్ట్...!



**భీమిలి, విశ్వంవాయిస్ న్యూస్ :**
విద్యతోనే సర్వతో ముఖాభివృద్ధికి నాందని చదువే వ్యక్తి వికాసానికి, రాష్ట్ర అభివృద్ధికి పునాదని గమ నించిన మన ప్రియతమ ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాలనకు శ్రీకారం చుట్టారని తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి గంటా నూక రాజు అన్నారు భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూక రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు డిఎస్సి అభ్యర్థులు గత ఐదేళ్లుగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల భర్తీ ప్రకటన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో వెలు వడిందని ప్రతీ ఒక్కరూ బాగా చదివి మీ కళలను సాకారం చేసు కోవాలనన్నారు ఈ సందర్భంగా డిఎస్సి కోసం ప్రిపేరు అవుతున్న అభ్యర్థులకు గంటా నూకరాజు ఆల్ ద బెస్ట్ చెప్పారు ఇంకా భవిష్యత్తు లో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అనేక ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వెల్లువెత్తే అవకాశం ఉందనన్నారు వైకాపా ఐదేళ్ల పాలనలో చదువు కున్న యువతీయువకులు సర్వం కోల్పోయారని ఉద్యోగాలు లేక ఉపాధి అవకాశాలు లేక చెడు అలవాట్లకు బానిసలుగా మారి తప్పుదోవ పట్టాల్సిన పరిస్థితులు వైకాపా పాలకులు తీసుకు వచ్చార నన్నారు కానీ రాష్ట్ర ప్రజలు ఈ రాష్ట్రానికి ఏమి కావాలని కోరు కున్నారో? అది ఎవరితో సాధ్య పడుతుందో గమనించి సార్వత్రిక ఎన్నికల్లో ఎవరూ ఊహించని తీర్పు ఇచ్చారనన్నారు ప్రజ లందరూ ముక్తకంఠంతో ఇచ్చిన కూటమి గెలుపుతో రాష్ట్రం ముఖ చిత్రం మారబోతుందనన్నారు నారా చంద్రబాబు నాయుడు,నరేంద్ర మోదీ,పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని గంటా నూకరాజు ఆశా భావం వ్యక్తం చేసారు.

## సార్వత్రిక ఎన్నికల సమయంలో సుమారు రెండు కోట్ల విలువగల

### అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు



**అనకాపల్లి, విశ్వంవాయిస్ న్యూస్ :**
2024 సార్వత్రిక ఎన్నికలు విజయ వంతంగా నిర్వహించడంలో భాగంగా అనకాపల్లి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., 2024 సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా అనకాపల్లి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు, సిబ్బందికి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కమిషనర్ ఎం.రవి ప్రకాష్ ఐపీఎస్ గారు సుమారు రెండు కోట్ల విలువైన అక్రమ మద్యం స్వాధీనం చేసుకోవడం, జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకారం అందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేసి, అనకాపల్లి జిల్లాకు పంపించిన ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., తన కార్యాలయంలో అభినందించి అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

**ప్రశంసా పత్రాలు పొందిన అధికారులు:**
జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఇంచార్జ్, సెబ్.బి.విజయభాస్కర్, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ కె.జయసింహ చౌదరి, అనకాపల్లి ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్, నర్సీ పట్నం ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కె.సునీల్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ కానిస్టేబుల్స్ జి.ప్రసన్నకుమార్, సి.హెచ్. వెంక టేశ్వరరావు, కె.సత్తిబాబు లకు జిల్లా ఎస్పీ అందజేశారు.

## పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్.



**అనకాపల్లి, విశ్వంవాయిస్ న్యూస్ :**
జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., జిల్లా పోలీసు కార్యాలయంలో వినతులు స్వీకరించేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ రోజు జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో 8 మంది పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి, వారి అనారోగ్య, ఉద్యో గ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీ గారికి విన్న వించుకోగా, ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి, సాను కూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్క రించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## 19 నుంచి జర్నలిస్టులకు అపోలో ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున**
**- జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా వైద్య పరీక్షలు**



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :**
సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు యంత్రాంగం తరపున ప్రత్యేక చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి అపోలో ఆసుపత్రిలో జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 సంవత్సరంలో అక్రిడిటేషన్ కలిగిన జిల్లాలోని జర్నలిస్టులందరి వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా అపోలో ఆసుపత్రి యాజమాన్యానికి పంపించామని చెప్పారు. సంబంధిత జాబితాను సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచామని వెల్లడించారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులు ఆరిలోవలోని అపోలో ఆసుపత్రిలో 19వ తేదీ ఉదయం 8.00 నుంచి 9.30 గంటల మధ్యలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. పరీక్షల అనంతరం రిపోర్టులు వచ్చాక వైద్యుడిని సంప్రదించి చెకప్ కూడా చేయించుకునేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. వైద్య పరీక్షలు రోజుకు 50 మంది చొప్పున సోమవారం నుంచి శు క్రవారం వరకు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని జర్నలిస్టులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.**ప్రాథమిక వివరాలు ఫోన్ ద్వారా తెలియజేయాలి**
ఈ నెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్న వైద్య పరీక్షల నిమిత్తం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు ముందుగా వారితో పాటు వారి జీవిత భాగస్వామి ప్రాథమిక వివరాలను సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ నుంచి తెలియజే యాలని కలెక్టర్ ప్రకటనలో సూచించారు. పి.ఆర్.వో. కిశోర్ కు ఫోన్ నెం.80086 56504 ద్వారా తెలియజేయాలని చెప్పారు.

## వెలగపూడి రామకృష్ణ బాబును ఘనంగా సన్మానించిన




### 18, 17వ వార్డు యూనియన్ తోపుడు బండ్లు వర్తకులు సంఘం

**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఎంవిపి కాలనీ 18 17వ వార్డు యూనియన్ తోపుడు బండ్లు వర్తకులు సంఘం అందరూ కలిసి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తోపుడు బండ్లు సంఘం.చేతుల మీదుగా ఆఫీస్ వద్ద పూల మాలతో సన్మానం చేసి కేక్ కటింగ్ కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కొరకు అంకితభావంతో పనిచేసిన గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని తద్వారా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులను కార్యకర్తలను నైపుణ్యంతో ముందుకు తీసుకుని వెళ్లి మరింత పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో 18వ వార్డ్ కార్పొరేటర్ గొల్లగానే మంగ వేణి పోల రావు 18వ ఇంచార్జ్.. పు కల్ల ధనలక్ష్మి శంకర్ జనసేన. అధ్యక్షులు శ్రీనివాస్ పట్నాయక్.అధ్యక్షుడు దల్లి రవికుమార్ . ప్రెసిడెంట్ శివప్రసాద్. వైస్ ప్రెసిడెంట్. శ్రీనివాసరావు క్యాషియర్ రాజేష్. రాజుగారు..రవణ. రాంబాబు.రాజేష్. రాజు. ప్రకాష్ బెహరా. పాల్గొన్నారు.

## కువైట్ అగ్ని ప్రమాదం బాదా కరం

### జిల్లా అధ్యక్షులు రవీంద్ర, కేఎన్ఆర్




**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :**
రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి సూచనల మేరకు విశాఖ విమానాశ్రయంలో శనివారం ఉదయం కువైట్ లో అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు తెలుగు వారి మృత దేహాలను వారి కు టుంబ సభ్యులకు అందజేసిన బిజెపి విశాఖ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఉపా ధ్యక్షులు వసంత్ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసిం గరావు మండల అధ్యక్షులు నాగేశ్వరావు తదితరులు. రవీంద్ర కేఎన్ఆర్ మాట్లాడుతూ కువైట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మొత్తం 46 మంది భారతీయ కార్మికులు మృతి చెందారని అన్నారు. ప్రదాని మోదీ చొరవతో కేంద్ర మంత్రి కువైట్ వెల్లి ప్రత్యేక విమానంలో మృత దేహాలను భారత్ తరలించారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి తెలియ పరిచారు వారి



ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు ఈ సంద ర్భంగ మృతుల కుటుంబ సభ్యులు కాంతారావు లక్ష్మి నారాయణ ఎంపి పురంధేశ్వరికి బిజెపి నాయకులు రవీంద్ర కేఎన్ఆర్ సకు ధన్య వాదాలు తెలిపారు.

# పేద మహిళకు తోపుడు బండిని అందజేసిన గోరంట్ల



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**
జీవన ఉపాధి కోసం ఉదయం టిఫిన్స్ అమ్ముకుని జీవనం సాగిస్తున్న స్థానిక 19వ వార్డ్ ఆల్కట్ గార్డెన్స లో కన్నమ్మ తల్లిగుడి దగ్గరలో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న దోమరాజు రాధా అనే పేద మహిళకు గోరంట్ల రవిరామ్ కిరణ్ (జి ఎస్ ఆర్ హిస్పిటల్స్) వారి ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మరియు వారి కుమార్తె కంఠమనేని శిరీష చేతులు మీదుగా తోపుడు బండినీ అందజేశారు. గతంలో ఆ మహిళకు ఇచ్చిన మాట మేరకు శుక్రవారం రోజున రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారి నివాసం నందు ఆ మహిళ వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఉండేందుకు సుమారు 15000 రూపాయలు విలువచేసే తోపుడు బండిను ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమం లో రూరల్ మండల అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, 19 వ వార్డ్ ఇంచార్జి గోందేసి హరినాథ్, బొప్పన నానాజీ,కిషోర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆదిత్య తక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఫాదర్స్ డే వేడుకలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక ఆదిత్య తక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఫాదర్స్ డే వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. అందరికి తమ తండ్రే సూపర్ హీరో నడిచే దైవం లాంటి వారు తండ్రి మా ఆదిత్య తక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్లో మేం పిల్లలకు విలువలతో కూడిన విద్యను పెంపొదించే విధంగా మరియు వారి జీవితంలో వాటిని గుర్తుంచుకుని అవలంబించే విధంగా వాళ్లని తయారుచేసే వైపుగా అడుగుల వేస్తున్నాం. అందుకే తండ్రికి పిల్లలకి మధ్య ఉండే అనుబంధాన్ని పెంచే గొప్ప కార్యక్రమంలో ఆదిత్య తక్ష్ ఇంటర్ నేషనల్ స్కూల్ మేనేజ్మెంట్ స్టాఫ్, విద్యా ర్థులు భాగస్వామ్యం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆదిత్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి ఆదిత్య ఇనిస్టుష న్ డైరెక్టర్ శృతిరెడ్డి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా. కర్రి రామారెడ్డి, పెర్సనాలిటీ డెవలప్మెంట్ కోచ్ చక్రధర్ పాటి,ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. గోదావరి నదీ జలంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసారు. తల్లిదండ్రులు వివిధ ఆటల పోటీలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# సాంస్కృతిక పునర్జీవానికి అరసం కృషి

## - రాష్ట్ర అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్



**కాకినాడ,విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ లో సాంస్కృతిక పునర్జీవానికి ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కృషి చేస్తున్నదని అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అన్నారు. ఆదివారం కాకినాడ పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కాకినాడ జిల్లా ప్రథమ మహాసభలో పాల్గొనడానికి విచ్చేసిన ఆయన శనివారం స్థానిక రామారావుపేటలోని ఎస్.టి.యు. (స్టేట్ టీచర్స్ యూనియన్) కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలిగిన రచయితల్లో చైతన్యం తీసుకువచ్చి సంస్కృతిక పునర్జీవానికి కృషి చేసేందుకు అన్ని జిల్లాల్లో అరసం శాఖలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా మూడు జిల్లాలుగా ఏర్పడిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటికే తూర్పుగోదావరి, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో శాఖలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకి కేంద్రమైన కాకినాడ జిల్లాలో అరసం శాఖను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. 1936లోనే జాతీయ స్థాయిలో అభ్యుదయ రచయితల సంఘం అరసం ఏర్పడిందని, 1943లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అరసం ఆవిర్భవించి, లౌకిక ప్రజాస్వామిక భావజాల విస్తృతికి దోహదపడిందని వల్లూరు శివప్రసాద్ అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చెరుకుపల్లి సింగారావు, తూర్పుగోదావరి జిల్లా అరసం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, మహాసభ కన్వీనర్ వేదుల శ్రీరామ శర్మ (శిరీష), చింతపల్లి సుబ్బారావు, పత్సమట్ల సుబ్బరాజు, గుండు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కె.గంగవరం మండలం ఎర్ర పోతవరం గ్రామంలో

## అంబేద్కర్ విగ్రహంపై దుశ్చర్య కు పాల్పడిన దుండగులు అరెస్ట్



**రామచంద్రాపురం,కే. గంగవరం, విశ్వంవాయిస్ న్యూస్:**
అమలాపురం ఈనెల 8వ తారీఖున ( శనివారం ) రాత్రి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కె. గంగవరం మండలం యర్రపోత వరం గ్రామం ఇరిగేషన్ లాకులు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహముపై దుశ్చర్య కు పాల్పడి, వర్గాల మధ్య విభేదాలను సృష్టించేటట్లు రాసి బోర్డు వేలాడతీయటం పై విప్పర్తి సత్యనారయణ ఇచ్చిన పిర్యాదు పై పామర్రు పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్.171/2024, U/s 153(A), 509, 506 r/w 34 IPC & Sec 3(1), (t), (v), 3(2), (va) of SCs & STs (POA) Amendment Act 2015, (No 1 of 2016) పామర్రు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసును త్వరితగతిన చేదించుటకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ యస్. శ్రీధర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ యస్. కె. ఖాదర్ భాష పర్యవేక్షణలో, దర్యాప్తు అధికారి రామచంద్రపురం డి.ఎస్.పి బి రామకృష్ణ ఆధ్వర్యంలో, రామచంద్రపురం సీఐ పి దొరరాజు , సర్కిల్ ఎస్.ఐ లు వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, పలు రకాల సాంకేతిక పరిజ్ఞానాలను,ఉపయోగించి వివిధ కోణాలలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి, శుక్రవారం 14.06.2024 తేదీన ఈ నేరానికి పాల్పడిన ఇద్దరు ముద్దాయిలను ఎ -1: పిల్లి రాంబాబు, తండ్రి వీర్రాజు, వయసు /42 సంలు, పంపన వారి పాలెం, యర్ర పోతవరం గ్రామము, కే గంగవరం మండలం ఏ-2 కోరుకొండ స్వామి నాయుడు, తండ్రి మీరాబీ, వయసు /50 సంలు, యర్ర పోతవరం గ్రామము, కే గంగవరం మండలం డి.ఎస్.పి రామచంద్రాపురం అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ముద్దాయిలు పిల్లి రాంబాబు కోరుకొండ స్వామి నాయుడు పథకం ప్రకారం 08.06.2024 వ తేదీన రాత్రి ఏ 2 ఇంటి ప్రక్కన ఉన్న చెత్తకుప్ప నుండి సేకరించిన మూడు చెప్పులతో, దండగా కట్టి, వైట్ పేపర్ పై కొన్ని వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే విదముగా, అవమానకర రీతిలో వ్రాసి అట్టముక్కకి అంటించి, ప్లాస్టిక్ వైరు కట్టి, చెప్పులదండ మరియు బోర్డులను అదే రోజు రాత్రి విగ్రహం ఎడమ చేతికి తగిలించినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ అంశాన్ని వివిధ కోణాల్లో సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా సమగ్ర దర్యాప్తు జరిపి నిర్ధారించడం జరిగింది. ఈ విషయాన్ని ముద్దాయిలు కూడా విచారణలో జరిగిందని తెలిపారు . రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బి. రామకృష్ణ ముద్దాయి లు ఎ 1A2 లను అరెస్టు చేసి, వారివద్దనుండి దర్యాప్తులో బాగంగా నేరంనకు ఉపయోగించిన వస్తువులను, సెల్ ఫోన్లను, రెండు బైక్ లను స్వాదీన పరుచుకొని కోర్టు నందు ప్రవేశపెట్టి శనివారం రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన దర్యాప్తు అధికారి రామచంద్రపురం డి.ఎస్.పి బి. రామకృష్ణ , దర్యాప్తులో సహకరించిన, రామచంద్రాపురం సిఐ పి. దొర రాజు , పామర్రు పి. యస్ ఎస్. ఐ. జానీ బాష , వారి సిబ్బందిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ శ్రీధర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# టీడీపీతోనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన వాసిరెడ్డి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర ప్రజలందరికి సంక్షేమ పాలన అందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల మహాకూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా శనివారం కాకినాడ ఏపీఎస్పీ వద్ద ఉన్న ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, మిఠాయిలను పంచి వారిలో ఒకరికి సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉపాధ్యాయ నియమాకానికి డిఎస్సీ నిర్వహణ, యువతలో ప్రతిభను పెంపొందించేందుకు ఏర్పాటు చేసే కార్యక్రమంకు రూపకల్పన, పేదల కడుపు నింపే అన్న కేంటీన్ల ఏర్పాటు, వృద్ధుల పింఛన్ల పైన పెంపు పైన, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుపై తొలి సంతకాలు చేసి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేనల మహాకూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రజారంజక పాలన అందిస్తుందని దాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బావిశెట్టి ప్రసాద్, కూరాకుల చినబాబు, గొల్లపల్లి రాంబాబు, గాజుల వీరభద్రరావు, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, వాసిరెడ్డి రమేష్, అత్తిలి పవన్ కుమార్, మందల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# నేనేం పాపం చేశానమ్మా...!?అమ్మా.. ఏడుస్తున్నావా..! ఎందుకమ్మా రోదిస్తావ్..




నీ ఒడిలో ఉండగానే ఓ మృగం నన్ను కాటేసిందని కుమిలిపోతున్నావా! తల్లి పొత్తిళ్లలోనే ఆడపిల్లకు రక్షణ లేదని బాధ పడుతున్నావా..అయినా..ఏడ్చి ఏం సాధిస్తావమ్మా? ఎంత మంది మాతృమూర్తులకు గర్భ శోకం మిగిల్చినా, ఈ పాడు లోకం మారదమ్మా? ఎన్ని వేల కళ్లు వర్షించినా కామాంధుల్లో మార్పు రాదమ్మా..! ఆరేళ్ల ప్రాయంలోనే నాకు నూరేళ్లు నిండటం ఏమిటో?పురిటిలోనే కన్ను మూసినా ఏ మాయదారి రోగమో బలి తీసుకుందని కొన్ని రోజులు బాధపడి మరిచిపోయే దానివేమో... పొట్ట కూటి కోసం ఉన్న ఊరు దాటే క్రమంలో రహదారి ప్రమాదం మింగేసినా 'ఆయుష్షు ఇంతే' అనుకునేదానివి కదమ్మా.అంతా బాగుండి..అప్పటిదాకా 'ఆడి పాడిన' నేను నిశీధిలో కనుమరుగై పోవడానికి ఎవరిదమ్మా పాపం..ఎందుకమ్మా నాకీ శాపం..? అందుకే ఎవరినీ ఏమీ అనలేక ఆ దేవుడినే నిందిస్తున్న.మానవ విలువలు మాయమై పోతున్న లోకంలో ఆడబిడ్డగా నన్నెందుకు పుట్టించావని నిలదీస్తున్న.నవ మాసాల పాటు నీ కడుపులో ఎంతో పదిలంగా ఉన్నా.. భూమి మీద పడిన నాటి నుంచి కాలు కింద పెట్టనివ్వని నీ అనురాగంతో ఉక్కిరిబిక్కిరైన, అమ్మ పక్కన ఉందనే ధీమా తోనే కదమ్మా హాయిగా నిద్దరోయాను.మా పిల్లల్లాగా అందరి మనసులూ స్వచ్ఛమైనవేనని అనుకున్నా. మనుషుల్లోనూ మృగాలుంటాయని తెలియదమ్మా.. చిమ్మచీకట్లో విలవిలలాడు తున్నా.. గిలగిలా కొట్టుకుంటున్నా కరిగిపోలేదమ్మా ఆ పాషాణ హృదయం.నాకు తెలియక అడుగుతున్నా..నేనేం పాపం చేశానమ్మా? ఆడపిల్లగా పుట్టడం ఏమైనా శాపమా అమ్మా ..?నా లాంటి చావు ఎవరికీ రావొద్దమ్మా! ఇంత క్రూరమా అమ్మా..?అమ్మా.. నిజంగా ఇప్పుడనిపిస్తుంది.. ఈ మానవ జన్మకు బదులు 'పక్షిగా పుట్టి ఉంటే' ఇంకొ ఏదైనా జంతువు దాడి చేయడానికొచ్చినా న్నాళ్లు 'హాయిగా భూమ్మీద విహరించేదాన్నేమో'! ఎగురుకుంటూ పోయేదాన్ని కదమ్మా...! అయినా నా ఒక్కదానికే కాదమ్మా.. ఇంతకు ముందు ఎంతో మంది నాలాంటి అభాగ్యులు బలైపోలేదా?అప్పుడూ ఈ 'సమాజం ఏడ్చింది..' అంత కన్నా చేసేదేం లేదు కదా! కామంతో కళ్లు మూసుకుపోయి, 'పశువుల కన్నా హీనంగా' ప్రవ ర్తించే 'మనుషుల్లో ఎప్పుడొస్తుందమ్మా మార్పు?' 'పసి మొగ్గలకు'.. బడికెళ్లే బాలికలకు...కళాశాలకు వెళ్లే అక్కలకు... 'ఇంట్లో ఉండే అమ్మ లకు...' ఇలా ఏ వయసు వారికీ "రక్షణ లేని ఈ లోకంలో" మార్పు ఎప్పుడు వస్తుందమ్మా..? 'వావి వరసలు మరచిపోయి', కామంతో కళ్లు మూసుకుపోయి ప్రవర్తించే వారు ఉన్నంత కాలం "నీలాంటి అమ్మలకు ఈ శోకం తప్పదమ్మా." ఓవైపు "మనిషి అంతరిక్షంలోకి వెళ్తున్నా" ఆడపిల్ల లపై అఘాయిత్యాలు ఆగడం లేదు. నా చావుతోనైనా ఈ లోకం మారాలి.. నీలాంటి వేదన వేరే తల్లికి రాకుండా ఉంటే బాగుండు కదమ్మా..! చివరగా ఆ "దేవుడు కనిపిస్తే ఒక మాట అడగాలనుందమ్మా".."ఆడ పిల్లలపై అఘాయిత్యాలు లేని గ్రహంలో పుట్టించమని".మన భారత దేశపు తెలంగాణ రాష్ట్రం సుల్తానా బాద్ మండలం కాట్నపల్లిలో కామాంధుడి "విషపు కాటుకి బలైన" 6 ఏండ్ల చిన్నారి ఆత్మఘోష.

# మెగా డీఎస్సీ ప్రకటన హర్షణీయం

**- జీవో117ను వెంటనే రద్దు చేయాలి**
**- విద్యా సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషి చేయాలి**



**తూర్పు గోదావరి జిల్లా:విశ్వం వాయిస్ న్యూస్:**
ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీపై చేయడం హర్షణీయమని ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.సత్యనారాయణరెడ్డి, ఐ.విష్ణుమూర్తిలు పేర్కొన్నారు.శనివారం వారు ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నూతన విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ నియమితులు కావడం సంతోషించదగ్గ విషయంగా వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య తీరుతో విద్యాశాఖలో సమస్యలు పేరుకు పోయాయన్నారు. గత ప్రభుత్వ హయాంలోని సమస్యలను ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు. విద్యాశాఖకు గుదిబండగా ఉన్న జి ఓ 117ను వెంటనే నూతన ప్రభుత్వం రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీవో 117 వలన ప్రాథమిక విద్య తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గి, పాఠశాలలు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే డీఏ బకాయిల చెల్లింపుతో పాటు, ఐఆర్ను ప్రకటించాలన్నారు. 12వ పీఆర్సీ త్వరితగతిన నివేదిక ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలన్నారు. ప్లస్2 పాఠశాలల్లో లెక్చరర్స్ నియామకం, ఇతర సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి, విద్యావ్యవస్థను గాడిలో పెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరారు. మెగా డీఎస్సీ ప్రకటించడం పట్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.సత్యనారాయణరెడ్డి,ఐ.విష్ణుమూర్తి తో పాటుగా, కోశాధికారి పల్లాల దియ్యపురెడ్డి, బి.శ్రీను, వై.శారద తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపరచి అత్యుత్తమ విద్యను అందించాలి

- నాణ్యమైన విద్యకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది.
- అన్ని పాఠశాలల్లో సమస్యలపై సమగ్ర నివేదిక అందించాలి.
- రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రతీ ప్రభుత్వ పాఠశాలల్లోను విద్య ప్రమాణాలను పెంచి నాణ్యమైన విద్యను అందించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. నాణ్యమైన విద్యకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అందుకు అనుగుణంగా విద్యా శాఖ అధికారులు పనిచేయాలని, బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజానగరం నియోజకవర్గం లోని మూడు మండలాల ఎంఈఓలు శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను కలిసి శుభాకాంక్షలు అందజేసారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుండే మంచి విద్యను విద్యార్థులకు అందేలా చూడాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను పెంచాలని ఆదేశించారు. రాజానగరం నియోజకవర్గం లోని పాఠశాలల నిర్మాణం, ప్రగతిని ఎమ్మెల్యే బత్తుల సమీక్షించారు. విద్యా వ్యవస్థలో సమస్యలపై తనకు అవగాహన ఉందని.. నియోజకవర్గంలో పాఠశాలల సమస్యలపై సమగ్ర నివేదికను రూపొందించి తనకు అందజేయాలని అన్నారు. ఈ సమస్యల నివేదికలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళడం ద్వారా వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. గాదరాడ, కణుపూరు, కోటికేశవరం, సీతానగరం ప్రాంతాల్లో ఆర్ఎంఎస్ఏ కింద చేసిన పనులకు బిల్లులు పెండింగ్ లో ఉన్న విషయం అధికారులు ఎమ్మెల్యే బలరామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరిస్తానని, బిల్లులకు సంబంధించి నివేదికను తనకు అందించాలని అన్నారు. విద్యతోనే వ్యక్తిత్వ వికాసం, సమాజం చైతన్యవంతం అవుతుందని ఈ విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులు ఈ యజ్ఞంలో కీలక పాత్రదారులన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విధ్యాశాఖాధికారి (డిఇఓ) వాసుదేవరావు, డివైఇఓ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నేహా మాలిక్ బీచ్‌సైడ్ బ్లిస్

"నాకు స్వర్గం ఉన్నట్లయితే, దానికి ఒక బీచ్ జోడించబడి ఉంటుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను... నేహా తన అనుచరులను విస్మయానికి గురిచేసే చిత్రాల శ్రేణిని పంచుకున్నారు, నేహా తన సాహసోపేతమైన స్ఫూర్తిని అద్భుతమైన నీలిరంగు బికినీలో నానబెట్టారు. దుస్తులలో, ఆమె చక్కని శరీరాకృతి మరియు గాంభీర్యం మరియు విశ్వాసాన్ని వెదజల్లుతుంది , దానికి ఒక బీచ్ జోడించబడిందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను సంగ్రహించబడిన ఛాయాచిత్రాలు, నేహా వివిధ భంగిమల్లో స్వేచ్ఛ మరియు ఆనందాన్ని ప్రసరింపజేస్తున్నాయి. ఈ చిత్రాలు ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించడమే కాకుండా ఖచ్చితమైన బీచ్ డే యొక్క సారాంశాన్ని కూడా తెలియజేస్తాయి. వర్క్ ఫ్రంట్‌లో, ప్రముఖ భోజ్‌పురి గాయకుడు ఖేసరి లాల్ యాదవ్ పాడిన "తేరే మేరే దర్మియన్" అనే మ్యూజిక్ వీడియోలో నేహా మాలిక్ ఇటీవల కనిపించింది. ఈ వీడియో అభిమానుల నుండి మంచి ఆదరణ పొందింది, బహుముఖ ప్రతిభావంతులైన నటిగా నేహా స్థానాన్ని మరింత సుస్థిరం చేసింది.


సినీ వాయిస్ CINEMA

# పరమ చెత్త ట్రోలింగ్ ఎదుర్కొన్నాను



భవిష్యత్‌లో చరణ్ తో కలిసి జగదేక వీరుడు అతిలోక సుందరిలో నటించే వీలుంది. మృగనయానలతో వాలు చూపులతో గుండె గిల్లుతున్న కొంటె లేడీ జాన్వీ కపూర్ టాలీవుడ్ లో ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి అగ్ర హీరోల సరసన నటిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ దేవరతో తెలుగు చిత్రసీమలో అడుగు పెడుతున్న ఈ నవయవ్వని, బుచ్చిబాబు స్పోర్ట్స్ డ్రామాలో చరణ్ సరసన నటించేస్తోంది. భవిష్యత్‌లో చరణ్ తో కలిసి జగదేక వీరుడు అతిలోక సుందరిలో నటించే వీలుంది. %ఇదిలా ఉంటే జాన్వీ కపూర్ నటించిన %-%మిస్టర్ %ఙ% మిసెస్ మహి%-% ఇటీవలే విడుదలైన సంగతి తెలిసిందే. ఇందులో కూడా రాజ్‌కుమార్ రావు ప్రధాన పాత్ర పోషించారు. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. అయితే జాన్వీ నటనకు మంచి పేరొచ్చింది. ఈ చిత్రం గురించి జాన్వీ కపూర్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. స్పోర్ట్స్ డ్రామాలో నటించినందుకు పెద్దగా ట్రోల్ చేసారని వెల్లడించింది. ఒక వైద్యుడు సోషల్ మీడియా ఖాతాలో క్రికెట్ ఆధారిత సినిమా చేయడానికి చెత్త అభ్యర్థి అని తనను ట్రోల్ చేసినట్టు జాన్వీ వెల్లడించింది. జాన్వీ కపూర్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడి ఒక సంవత్సరం పాటు క్రికెట్ ఆడటం నేర్చుకుంది. క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు తన భుజాలకు కూడా గాయమైంది. క్రికెట్ ప్లేయర్ గా తన నట ప్రదర్శనకు నిజానికి చాలా మంది నుంచి ప్రశంసలు కురిసాయి. క్రిటిక్స్ సైతం ప్రశంసించారు. అయితే సదరు వైద్యుడి అభిప్రాయం వేరుగా ఉంది. తాను ఇంత ఇచ్చినా ఈ ట్రోల్స్ ఎప్పటికీ ఆగవని, కొన్నిసార్లు అవి పెద్దగా బాధించాయని, అయితే జీవితంలో తాను కోరుకున్నది చేస్తూనే ఉంటానని జాన్వీ చెప్పింది. ధడక్ చిత్రంతో కథానాయికగా కెరీర్ ప్రారంభించిన జాన్వీ కపూర్ పలు చిత్రాల్లో అవార్డ్ విన్నింగ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది.

# వాటే డ్రస్ మృణాల్



ఆ సినిమా మంచి విజయం సాధించడంతో టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా నిలిచింది. బాలీవుడ్ ప్రేక్షకులకు చాలా కాలం క్రితమే సీరియల్స్ మరియు సినిమాల ద్వారా పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. తెలుగు వారికి మాత్రం కొన్నాళ్ల క్రితం సీతారామం సినిమాతో పరిచయం అయ్యింది. ఆ సినిమా మంచి విజయం సాధించడంతో టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా నిలిచింది. సీతారామం సినిమా తర్వాత ఈ అమ్మడు హాయ్ నాన్న తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. అయితే ఇటీవల వచ్చిన విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ మాత్రం నిరాశ పరిచింది. ఆ సినిమా నిరాశ పరచినా కూడా మృణాల్ జోరు మాత్రం తగ్గలేదు అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. ప్రస్తుతం తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా నటిస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు పికాక్ అనే ప్రముఖ మ్యాగజైన్ కోసం కవర్ ఫోటో షూట్ ఇచ్చింది. విభిన్నమైన ఔట్ ఫిట్ లో మృణాల్ ఆ కవర్ పై మెరిసింది. అయితే కొందరు మాత్రం ఇదేం డ్రెస్ అమ్మడు అంటూ పెదవి విరుస్తున్నారు. మరి కొందరు స్కిన్ సో చేయకుండా కవర్ పై ఫోజ్ ఇవ్వడం ఏంటో అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి మృణాల్ ఠాకూర్ ఈ కవర్ పేజీ ఫోటో వైరల్ అవుతుంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తూ ఉంటారు.




భీష్మ మూవీ తర్వాత నితిన్ కు సరైన హిట్ దక్కలేదనే చెప్పాలి. రిలీజ్ అయిన అన్ని సినిమాలు కూడా హిట్ టాక్ సంపాదించుకోలేక పోయాయి. ఇప్పుడు

# నితిన్ రాబిన్ హుడ్.. లేడీ బాస్

భీష్మతో మంచి హిట్ ఇచ్చిన వెంకీ కుడుములపైనే భారీ ఆశలు పెట్టుకున్నారు హీరో నితిన్. ప్రస్తుతం వెంకీ కుడుముల దర్శకత్వంలో రాబిన్ హుడ్ మూవీ చేస్తున్నారు నితిన్. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్, గ్లింప్స్, పోస్టర్స్.. సినీ ప్రియులను ఆకట్టుకున్నాయి. మంచి బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా ఈ సినిమా నుంచి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. యంగ్ అండ్ టాలెంటెడ్ బ్యూటీ శ్రీ లీల ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. "వెయిట్- తెలియదు, హెడ్ వెయిట్- 8 (చెప్పలేనంత).. లేడీ బాస్ ఇక్కడ.. రాబిన్ హుడ్ నీరా వాసుదేవ్ (శ్రీ లీల) కు జన్మదిన శుభాకాంక్షలు" అంటూ మేకర్స్ రాసుకొచ్చారు.

క్రీడా వాయిస్

గెలుపుతో ముగించాలి

# కెనడాతో చివరి లీగ్ మ్యాచ్



సూపర్8 బెర్త్‌ను ఇప్పటికే ఖాయం చేసుకున్న టీమిండియా.. గ్రూప్-ఎలో చివరి లీగ్ మ్యాచ్ నేడు కెనడాతో తలపడనుంది. శనివారం జరిగే ఈ మ్యాచ్‌కు వర్ష ముప్పు పొంచి వున్నట్లు ఇక్కడి వాతావరణశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. దక్షిణ ఫ్లోరిడాలో శుక్రవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, శనివారం కూడా భారీ వర్షం కురిసే అవకాశమున్నట్లు ఫ్లోరిడా గవర్నర్ రాన్ దేశాంటిసిస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇక టీమిండియా విషయానికొస్తే%ా% ఈ గ్రూప్ నుంచి భారత్ 6పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ఇప్పటికే సూపర్8లోకి ప్రవేశించింది. ఈ గ్రూప్‌నుంచి అమెరికా(4పాయింట్లు), పాకిస్తాన్(2పాయింట్లు) 2వ బెర్త్ కోసం రేసులో నిలువగా.. ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో అమెరికా జట్టు ఓడితేనే పాకిస్తాన్‌కు ఛాన్స్ దక్కనుంది. ఇక శుక్రవారం ఐర్లాండ్-అమెరికా జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణం నిలిచిపోయింది. ఈ మ్యాచ్ రద్దు అయినా అమెరికా సూపర్-8 బెర్త్‌ను ఖాయం చేసుకుంది. టి20 ప్రపంచకప్‌లో నేపాల్-శ్రీలంక జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా తొలిసారి రద్దు అయ్యింది.

**రద్దు అయితే.. సూపర్8కు అమెరికా :** ఐర్లాండ్‌తో శుక్రవారం జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయితే గ్రూప్-ఎనుంచి అమెరికా జట్టు సూపర్8కు చేరనుంది. మ్యాచ్ రద్దు అయితే అమెరికా 5పాయింట్లతో రెండోస్థానంతో ముగిస్తుంది. అదే జరిగే పాకిస్తాన్ సూపర్8 ఆశలు అడియాశలవుతాయి. తొలి లీగ్ మ్యాచ్‌లోనూ అమెరికా జట్టు పాకిస్తాన్‌ను ఓడించి తొలి సంచలనానికి తెరలేపిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కెనడాను ఓడించిన అమెరికా.. ఐర్లాండ్‌తో మ్యాచ్ రద్దు కావడంతో 5పాయింట్లతో 2వ స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఇక పాకిస్తాన్ జట్టు అమెరికా, భారత్ చేతిలో ఓడి కెనడాపై ఘన విజయం సాధించింది. చివరి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై గెలిస్తే అదృష్టం కలిసొస్తున్న ఆ జట్టు ఆశలు అడియాశలైనట్లే..

# జలాశయాల్లోకి చేరుతున్న వరద నీరు



గతేడాది తీవ్ర వర్షాభావం వల్ల పలు ప్రాజెక్టులు కనిష్ఠ నిల్వలకు నీటి మట్టాలు పడిపోయాయి. ఈ ఏడాది జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాల రాకతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడడంతో జలశయాల్లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది జలాశయాల నీటి నిల్వ పెరగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తుంగభద్ర జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 105.78 టిఎంసిలు కాగా గతేడాది ఇదే సమయానికి 5.029 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం జలాశయంలో 5.59 టిఎంసిల నీరు నిల్వ ఉంది. తుంగభద్ర జలాశయ గరిష్ఠ నీటి మట్టం 1633 అడుగులు కాగా ప్రస్తుతం నీటి మట్టం 1582.13 అడుగులుగా ఉంది. గతేడాది ఇదే సమయానికి నీటి మట్టం 1581.10 అడుగులుగా ఉంది. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు వచ్చి తుంగభద్ర జలాశయంలోకి చేరుతోంది. ప్రస్తుతం 3215 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. గతేడాది ఇదే సమయానికి 405 క్యూసెక్కుల నీరు మాత్రమే వచ్చి చేరింది. గత పదేళ్ల సరాసరి ఇన్‌ఫ్లో 1501 క్యూసెక్కులుగా ఉంది.శ్రీశైలం జలాశయంలోకి ఎగువ నుంచి వరద నీరు రావడం లేదు. ఈ నెల 10న ఒక్క రోజు సుంకేసుల నుంచి 4052 క్యూసెక్కుల నీరు వచ్చి ఆగిపోయింది. శ్రీశైలం జలాశయ గరిష్టనీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 809 అడుగులుగా ఉంది. గతేడాది ఇదే సమయానికి జలాశయ నీటి మట్టం 809 అడుగులుగానే ఉంది. జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 215.807 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 33.7180 టిఎంసిల నీరు నిల్వ ఉంది. గతేడాది ఇదే సమయానికి జలాశయ నీటి నిల్వ 33 టిఎంసిలుగా ఉంది.

# ఐఎఎస్‌లు లేరు




న్యూఢిల్లీ : ఐఎఎస్ అధికారుల నియామకాలను పెంచాలని సిబ్బంది, శిక్షణ మంత్రిత్వశాఖ తన ఆంతరంగిక నివేదికలో అభిప్రాయపడింది. ఐఎఎస్ అధికారుల నియామకాలను ఏడాదికి 180 నుంచి 210-220కి పెంచాలని సిఫారసు చేసింది. 'ఐఎఎస్ అధికారుల సంఖ్యను పెంచాల్సిన అవసరం చాలా కాలం నుండే ఉంటోంది. ప్రతి సంవత్సరం అదనంగా మరో 30-40 మందిని యుపిఎస్‌సి నియమించాలని నివేదిక సిఫారసు చేసింది' అని పేరు చెప్పడానికి ఇష్టపడని ప్రభుత్వ అధికారి ఒకరు 'ది ప్రింట్' పోర్టల్‌కు తెలిపారు. సిబ్బంది-శిక్షణ మంత్రిత్వ శాఖ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపిఎ) సంయుక్తంగా ఈ నివేదికను రూపొందించాయి. జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ప్రభుత్వ శాఖల్లో భారీగా ఖాళీలు ఉన్నాయని ఆ అధికారి చెప్పారు. 2014 తర్వాత దేశంలో మరో వందకు పైగా జిల్లాలు ఏర్పడ్డాయి. అక్కడ సిబ్బంది కొరత ఉంది. ఈ నేపథ్యంలో ఆ ఖాళీలన్నీ భర్తీ చేసే వరకూ పది సంవత్సరాల పాటు ఏడాదికి 30 మంది కొత్త ఐఎఎస్ అధికారులను నియమించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని ప్రభుత్వాధికారి వివరించారు. ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా 1,365 ఐఎఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏటా 180 మంది అధికారులను మాత్రమే యుపిఎస్‌సి నియమించాలని ప్రభుత్వం 2012 నుంచి ఆంక్షలు విధించింది. ప్రతి ఏటా నియమించే ఐఎఎస్ అధికారుల సంఖ్యను పెంచే యోచన ఏదీ లేదని గత ప్రభుత్వంలో సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా పనిచేసిన జితేంద్రసింగ్ 2023లో పార్లమెంటుకు తెలియజేశారు. అధికారుల నియామకాలు పెంచితే నాణ్యతలో రాజీ పడాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అయితే ఖాళీల సంఖ్య అధికంగా ఉన్నందున నియామకాలను చేపట్టే విషయంపై ప్రభుత్వం ఆలోచన చేయవచ్చునని ప్రభుత్వాధికారి చెప్పారు. వీటికి అదనంగా డిప్యూటీ సెక్రెటరీ, డైరెక్టర్, జాయింట్ సెక్రెటరీ స్థాయిలో లేటరల్ ఎంట్రీ ద్వారా నియామకాలు జరిపేందుకు రంగం సిద్ధమైందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి 51 పోస్టుల భర్తీ కోసం త్వరలోనే ప్రకటన వెలువడే అవకాశం ఉంది. 2018-2023 మధ్యకాలంలో అఖిల భారత సర్వీసుల్లో (ఎఐఎస్) ఖాళీల భర్తీకి ప్రయత్నాలు జరిగాయి. ఈ కాలంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల ద్వారా జరిపిన నియామకాలు 812 నుంచి 1143కు పెరిగాయి. 2021లో 749 మంది అధికారులను మాత్రమే నియమించారు. ఇక ఐపిఎస్ అధికారుల విషయానికి వస్తే 2019లో 150 మందిని నియమించగా 2020 నుంచి ప్రతి ఏటా 200 మంది అధికారులను నియమించారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో కూడా అధికారుల నియామకాలు పెరిగాయి.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com